| | | |
|---|---|---|
| 6. | రూ. 5,016-00 | శ్రీమతి పి. లక్ష్మి గారు, శ్రీ శాంతి ఆశ్రమం మైత్రేయి ఆశ్రమం కొత్త కుటీరము నిమిత్తము |
| 7. | రూ. 1,000-00 | శ్రీమతి సౌమ్య గారు, మైత్రేయి ఆశ్రమం కొత్త కుటీరము నిమిత్తము |
| 8. | రూ. 11,000-00 | శ్రీమతి అల్లూరి లక్ష్మి నరసమ్మ గారు శ్రీ శాంతి ఆశ్రమం మైత్రేయి ఆశ్రమం కొత్త కుటీరము నిమిత్తము |
| 9. | రూ. 5,000-00 | శ్రీ రాజు గోవర్ధన్ యిళ్ళ గారు, పూనె, మైత్రేయి ఆశ్రమం కొత్త కుటీరము నిమిత్తము |
| 10. | రూ. 50,000-00 | శ్రీ డి. నగేష్ బాబు గారు, యు.ఎస్.ఎ., రిసెప్షన్ బిల్డింగ్ నిర్మాణము నిమిత్తము |
| 11. | రూ. 20,000-00 | శ్రీ కోలా సత్యనారాయణ మూర్తి గారు, కాకినాడ, మైత్రేయి ఆశ్రమం కొత్త కుటీరము నిమిత్తము |
| 12. | రూ. 10,001-00 | శ్రీ ఎన్.వి. సుబ్బారావు గారు & శ్రీమతి శాంతిరావు గారు, చెన్నై, మైత్రేయి ఆశ్రమం కొత్త కుటీరము నిమిత్తము |
| 13. | రూ. 20,000-00 | శ్రీఐ. రవికుమార్ గారు, హైదరాబాద్, రిసెప్షన్ బిల్డింగ్ నిర్మాణము నిమిత్తము |

## ప్రింటింగ్ & పబ్లికేషన్సు

| | | |
|---|---|---|
| 1. | రూ. 15,000-00 | శ్రీమతి అల్లూరి లక్ష్మి నరసమ్మ గారు, శ్రీ శాంతి ఆశ్రమము |

## పశు సంరక్షణ

| | | |
|---|---|---|
| 1. | రూ. 7,000-00 | శ్రీమతి కంటిపూడి గంగాభవాని గారు, రామకృష్ణ సేవాసమితి, వేట్లపాలెం |
| | రూ. 8,000-00 | శ్రీ సానిపిని వీర్రాజు గారు & శ్రీమతి వీరాయమ్మ గార్లు సిమెంటు & తవుడు వ్యాపారం, వేట్లపాలెం. పశువులుకు వట్టిగడ్డి నిమిత్తము |

---

న కదా పి చ వేదాంతో పాప మంగీకరోత్యథ ।
నీచస్త్వం దుర్భలం పాపీ శక్తి హీన ఇతాదృశమ్ ॥
కదనం శ్రుతి దృష్ట్వా స్యాదపరాధో మహాన్ కిల ।

వేదాంతం ఎన్నటికీ పాపాన్ని అంగీకరించదు. "నీవు నీచుడవు, దుర్భలుడవు, పాపివి, శక్తిహీనుడవు" అనే ఇలాంటి మాటలు వేద దృష్టిలో గొప్ప తప్పిదమవుతుంది గదా!

– స్వామి వివేకానంద

సజ్జన సో సజ్జన మిలే
హోవే దోదో బాత్
గదహో సో గదహో మిలే
ఖావే దోదో లాత్

సజ్జనునితో సజ్జనుడు కలిస్తే చల్లని ప్రసంగాలు సాగుతాయి. గాడిదతో గాడిద కలిస్తే కాలితన్నులు ఆరంభమౌతాయి.

– సంత్ కబీరు



# ॐ
# శాంతి

విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక
స్థాపకులు : పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్‌జీ మహరాజ్
గౌరవ సంపాదకులు : స్వామిని వినమ్రానంద

సంపుటి : 93 జనవరి - 2017 సంచిక : 1

## విషయసూచిక

పేజి నెం.

| | | |
|---|---|---|
| 1. | ప్రార్థన - శ్రీ మదోంకార త్రికాల స్తోత్రము | 03 |
| 2. | ధ్యానము - జగద్గురు శంకరాచార్య | 05 |
| 3. | పిఠాపురం శాఖలో మాతాజీ వారి సందేశం | 06 |
| 4. | నా మత దీక్ష - స్వామి ఓంకార్ | 07 |
| 5. | సాధకులకు శాంతి సందేశము "శ్రీ ఓంకార స్వామి వారి జీవితం" - పూజ్యశ్రీ చిదానంద స్వామి | 10 |
| 6. | ప్రణవము - బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు | 13 |
| 7. | పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీ వారి దివ్య సందేశం | 15 |
| 8. | స్వామిని వినమ్రానంద వారి సందేశం | 18 |
| 9. | శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది ముగింపు ఉత్సవాల ఆహ్వానం | 21 |
| 10. | సర్వమత శాంతి సమ్మేళనం ఆహ్వానం | 25 |
| 11. | వార్తలు - విరాళాలు | 26 |

☛ ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి – రచయితలే బాధ్యులు కాని, సంపాదకులు కారు. – ఎడిటర్

*జీవిత సభ్యత్వం (12 సం॥) : రూ. 1000/-   సాలుసరి చందా : రూ. 100/-*

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**దివ్యాత్మ స్వరూపులకు ప్రణామములు**

**నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు - భగవంతుడు అవ్యాజ కరుణతో నూతన సంవత్సరము ప్రసాదించినందులకు కృతజ్ఞతలు, ధన్యవాదములు...**

మహాత్ములు ఒక ఉపమానం చెప్తారు. జవసత్త్వాలు తగ్గిపోయిన వృద్ధుడొకడు ఇంటి నుండి తరిమివేయబడిపోతుండగా పాడుపడిన బావిలోనికి జారిపోయాడు. జారుతుండగా చేతికేదో ఆధారం దొరికింది. ఆ బావి గోడకు వేళాడుతున్న మొక్కకు కొన్ని పచ్చికాయలు ఉన్నాయి. ఒక చేత్తో ఎట్లో వాటిని కోసుకొని కొరకబోతే తనకు పళ్ళులేవని గ్రహించాడు. ఇంతలో, బావిలో కొంత వెలుతురు మెరిసింది. ఆ మెరుపు ఏమి అని చూస్తే తన చేతికి ఆధారంగా వున్నది. ఓ కాలసర్పం - కొండచిలువగా గుర్తించాడు. ఇది ఆ వృద్ధుని యొక్క స్థితి కాదు. మన అందరి పరిస్థితి కూడా ఇదే! మృత్యువు, కోరల్లో పొంచి ఉన్నప్పటికి విషయ భోగాలలో కాలాన్ని వృధా చేస్తున్నాము.

భగవంతుడు నూతన సంవత్సరాన్ని ప్రసాదించినందులకు అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా సకల ప్రకాశములకు ఆధారమైన ఓంకారాన్ని ఉచ్ఛ్వాస, నిశ్వాసలతో ధ్యానించుము. ఆ పరమశాంతిని పొందుటకు తగిన ఆధ్యాత్మిక మానసిక శక్తిని భగవంతుడు ప్రసాదించెదరు గాక !



ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఇట్లు

**జ్ఞానేశ్వరి మాతాజీ**

# ప్రార్థన

## శ్రీ మదోంకార త్రికాల స్తోత్రము

**శ్లో॥ ప్రాతర్భజామి తరణిం తమసోమదం తం**
**శాంత్యాశ్రమాంతరమునిం పరమం ప్రశాంతమ్।**
**రాగాది దోషరహితం సమదర్శినం తం**
**ఓంకార నామక మహం నత పారిజాతమ్॥**

**తా॥** శరణాగతులై, నమస్కరించిన భక్తుల పాలిటి పారిజాతకల్ప వృక్షమైన “శ్రీ ఓంకారులు” అను పేరుగల స్వామిని ఉదయం భజింతును. ఏలయనగా ఆ స్వామి ఉదయకాలపు సూర్యుడు లోకములయందలి తమస్సును (చీకటిని) తొలగించునటులే జీవుల హృదయమునందలి అజ్ఞానాత్మకమైన తమోగుణమును తొలగింపజేయును. ఆ ఓంకార మునీశ్వరుడు శాంత్యాశ్రమమునందు వసించుచుండును. లోకశాంతినే ఆశ్రమముగా చేసుకొని అందుండును. శాంతి కలవాడు కనుకనే ఆయన ఎల్లప్పుడును పరమప్రశాంతునిగా నుండును. సూర్యునికైనను ఉదయాస్తమయ కాలములయందు రాగము (ఎర్రతనము) ఉండును. కాని ఈ స్వామియందు రాగము మొదలగు దోషములుండవు. ఇక వస్త్రములయందలి రాగము (ఎర్రతనము) అందురా! అది సర్వోత్కృష్టమైన వారి వైరాగ్యభావమునకు చిహ్నమే కాని, అది వారియందలి దోషమునకు గుర్తుకాదు. సూర్యుడు ఎట్లు స్వపరబేధము లేక సర్వసముడై అన్ని ప్రదేశములకు తన వెలుగును ప్రసరింపజేయునో అట్లే ఈ స్వామి కూడా సర్వదేశములయందును, సర్వ ప్రజలయందును, సర్వమతముల యందును సమదృష్టి కల్గియుండును. అందువలననే ఈయనకు సమదర్శి అను నామము సార్ధకమైనది.

**శ్లో॥ మధ్యందినే ను ప్రభజే సువిచింత్య మూర్తిం**
**జ్ఞానేశ్వరీనుత మఖండ చిదాత్మ రూపమ్।**
**సన్మార్గబోధక మనూహ్య భావాలయస్థం**
**ఓంకార నామక మునిం నత పారిజాతమ్॥**

**తా॥** శరణాగతులై, నమస్కరించిన భక్తుల పాలిటి పారిజాతకల్ప వృక్షమైన “శ్రీ ఓంకారులు” అను పేరుగల మునీశ్వరుని మధ్యాహ్న సమయమునందు బాగుగా భజించుచుందును. ఏలయనగా ఆ స్వామి యొక్క మహిమాతిశయము మధ్యాహ్న సూర్యునివలె తేరిపారచూడరానిది. మనోవాక్కులకందనిది. కనుక ఆయన అచింత్యమూర్తి అయినాడు. అందువలననే ప్రకాశస్వరూపిణియగు శ్రీ జ్ఞానేశ్వరి ఆయనను సదా నుతించుచు, ఆయన గుణగణములను ప్రకాశింపచేయుచుండును. సర్వ ప్రకాశకమైన, అఖండమైన జ్ఞానమే ఆ స్వామి రూపమును ధరించినది. సూర్యుడు తన వెలుగుతో (ఎండతో) బురదప్రదేశములను ఎండించి ఎట్లు నడుచుటకు తగినట్లుగా సంస్కరించునో, ఈ స్వామి కూడా తన ఉపదేశ కిరణములతో

జీవుల హృదయములయందలి దుష్టభావములను ఎండించి, సర్వసమ్మతమగునట్లుగా సన్మార్గమును బోధించుచుండును. తన తపస్సాధనకై ఎవ్వడును అడుగిడనలవి కాని, చేర నూహింపని భవాలయమునందు (కైలాస శిఖరమునందు నివాసమేర్పరచుకొనెను). అంతకంటే అనూహ్యముగా ఆ స్వామి తపస్సు చేసిన కైలాసగిరి పర్వత శిఖర ప్రాంతము సర్వమత సామరస్యమును చాటుచూ, సర్వమత సామరస్య సూచకముగా కొలదికాలములోనే విశ్వము నందలి సందర్శకులనందరిని ఆకర్షించుటకై “విశ్వశాంతి క్షేత్రము” సమాయత్తమగుచున్నది.

**శ్లో॥ సాయం భజామి కృపయా సువదాన్యమూర్తిం**
**లోకోత్తరం సువిదితం సుచరిత్రవంతమ్।**
**శాంత్యాది బోధనపరం తపసామహాంతం**
**ఓంకార నామక మునిం నత పారిజాతమ్॥**

**తా॥** శరణాగతులై నమస్కరించిన భక్తులపాలిటి పారిజాత కల్పవృక్షమైన “శ్రీ ఓంకారులు” అను పేరుగల మునీశ్వరుని సాయంకాలమునందు భజింతును. లోకములో ఉపకారము చేసినవారినెవరినైనను “సంధ్యా సమయమునందు (దీపము పెట్టువేళ) స్మరింపవలెనని” అనుకొనుట పరిపాటి కదా! శ్రీమదోంకారస్వామి కాకినాడ వాస్తవ్యురాలైన “నిర్మల” యను బాలికపై అపారమైన దయతో తన కాలిలోని ఎముకను ఆమెకు దానమిచ్చి, “దధీచి” మహర్షి వంటి వదాన్యులు (దానగుణము గలవారు) అని ప్రసిద్ధికెక్కినారు. గనుక అట్టి వదాన్య మూర్తిని సాయంకాలములయందు దీపము పెట్టువేళ స్మరింతును. ఈ యతిశేఖరుడు లోకోత్తరుడు అనగా లోకులందరిలో శ్రేష్ఠుడు “లోక”మనగా తన దేశమును, “ఉత్తరుడు” అనగా దాటినవాడై అమెరికా, జపాను, జర్మనీ, ఫ్రాన్స్, బ్రెజిల్, హాంకాంగ్ మొదలగు దేశములయందు పర్యటించి, పేరు ప్రఖ్యాతుల నార్జించినవాడు. అందువలన సువిదితుడు అనగా ఖండఖండాంతర ములయందలి వారికందరకు బాగా పరిచయమైనవాడు. ఆదర్శ వంతమైన నడవడి కలవాడు. శాంతి మొదలగు సద్విషయములనందరికి బోధించి, లోక శాంతి ప్రార్థనను విశ్వవ్యాప్త మొనర్చినవాడు. “శాంతి” మొదలగు ఆశ్రితులకు ఆధ్యాత్మిక మార్గమును బోధించినవాడు. శాంతి మొదలగు సద్గుణములను సాధించు సాధన మార్గములను పదేశించువాడు. విశాఖపట్టణము నందలి కైలాసగిరియందును, తోటపల్లి కొండలయందున్న శ్రీ శాంత్యాశ్రమము నందును గొప్ప తపస్సు చేసి, మహాత్ముడైన వాడీస్వామి. దేవతలను త్రిసంధ్యలలో ఉపాసించుటయును, మహాత్ములను ముప్పొద్దుల సంస్మరించుటయు, మన భారతీయ సాంప్రదాయము కదా! అందువలన శాంత్యాశ్రమ స్థాపకుడై, శాంతి జ్ఞాన సంయుక్తుడై, (శాంతి, జ్ఞానేశ్వరిలతో కూడినవాడై) లోకమునకు విశ్వశాంతి ప్రార్థననందించి, శాంతి మార్గమును సూచించిన శ్రీ మదోంకార స్వామిని ఉదయము, మధ్యాహ్నము, సాయంకాలముల యందు కూడా భజించుచుందును. ఆ స్వామి ఆశీర్బలముచే విశ్వమంతయు శాంతి సుఖములందుకొనును గాక!

*ఓం శాంతిః శ్శాంతిః శ్శాంతిః*



# ధ్యానము

*- జగద్గురు శంకరాచార్య*

## శ్రీ సద్గురు పాదుకాస్తవము

**శ్లో॥ హృద్గతం విమలం మనోజ్ఞ విభాసితం పరమాణుకం**
**నీలమధ్య సునీలసన్నిభ మాదిబిందు నిజాంశుకం ।**
**సూక్ష్మ కర్ణిక మధ్యమ స్థితి విద్యుదాని విభాసితం**
**ప్రాతరేవ హి మానసాంతరి భావయేద్గురుపాదుకామ్ ॥**

**తాత్పర్యం :** హృదయంలో ప్రవేశించి, విమలమై, మనోహరమై, పరమాణువుకన్న సూక్ష్మమై ప్రకాశిస్తూ, వటపత్రమధ్యంలో మంచినీల కాంతి కలిగి తన్ను తానే కప్పుకొని ఆదిబిందువై, హృదయపద్మం లోని సూక్ష్మమైన కర్ణిక మధ్యలో విద్యుత్కాంతితో వెలిగే గురుపాదుకని ప్రాతః కాలంలో మనస్సు లోపల ధ్యానించాలి.

**వ్యాఖ్య :** పరమాత్మ దర్శనం హృదయంలోనే కావాలి. ఈ హృదయం నెత్తురుతో నిండి, నిమిషానికి డెభైసార్లు కొట్టుకొనే గుండె కాదు. ఈ మాంసమయ హృదయం ఛాతీలో ఎడమ ప్రక్క ఉంటుంది. పరమాత్మని చూడవలసింది ఆధ్యాత్మిక హృదయంలో. ఆధ్యాత్మిక హృదయం మాంసమయమైన గుండెకు కుడి ప్రక్కన ఉండే సూక్ష్మమైన స్థానం. యోగులకు తప్ప సామాన్యులకు కనిపించదు. ఇది సామాన్యులలో ముడుచుకొనియున్న తామర మొగ్గవలె ఉంటుంది. సాధనలో క్రమంగా వికసించి, చివరకు విచ్చుకొన్న పద్మంగా నిలబడుతుంది. ఈ హృదయ పద్మం యొక్క మణికర్ణికపైన వింత కాంతులతో వెలిగే సూక్ష్మమైన పరమాత్మ ఉంటాడు. ఆయన ఇందులోకి ప్రవేశించి, నిలిస్తేనే జీవుడు ప్రాణంతో తొణికిసలాడుతాడు.

**విమలం :** రజోగుణం, తమోగుణం రెండూ మలినమైనవి. ఆ రెండూ లేని వస్తువు పరమాత్మ. అందువల్ల ఆయన విమలుడు.

**మనోజ్ఞ విభాసితం :** చాలా అందంగా మనస్సుని ఆకర్షించే ప్రకాశం అది.

**పరమ, అణుకం :** అణువు కన్న సూక్ష్మమైనది అనంత తత్త్వం.

**నీలమధ్య సునీల సన్నిభం :** నీలమంటే వటపత్రమని ఒక అర్థం. పౌరాణిక గాథ ప్రకారం ప్రళయసమయంలో అన్ని లోకాలు జలమయమై ప్రాణులందరు నశించిపోయినప్పుడు, ఆ నీటిపైన వటపత్రం పైన సునీలంగా ఉండే బాలముకుందుడు కాలిబొటన వ్రేలిని నోటిలో పెట్టుకొని శయనించివుంటాడు.

వేదాంతార్థంలో నీలం రంగు కనిపించని వస్తువుకు సంకేతం. ఆధ్యాత్మిక హృదయం సూక్ష్మత్వ కారణంగా గోచరించదు. అందుచేత అది నీలంగా ఉంటుంది. అందులోను ఏ ఇంద్రియానికి, మనోబుద్ధులకు కూడా గోచరించని పరమాత్మ సునీలంగా శయనించి వుంటాడు.

**ఆదిబిందువు :** వ్యాసార్థం కలిగిన దానిని సున్నా అంటారు. వ్యాసార్థం లేనిది తనను తానే చుట్టుకొన్న సున్నా. వ్యాసార్థం లేనందున దానిని బిందువంటారు. సృష్టికి సిద్ధమైన పరమాత్మ ఆది బిందువు. ఆయన విస్తరించుకొన్నప్పుడు మొదటి వ్యాసార్థం కారణశరీరము, రెండోది సూక్ష్మశరీరము, మూడోది స్థూలశరీరము, నాలుగోది బ్రహ్మాండముగా విస్తరించుకొని వలయాలు ఏర్పడుతాయి.

**నిజ అంశుకం :** శుద్ధ చైతన్యమైన పరమాత్మ తన చైతన్యాన్ని బాహ్యస్ఫురణ అనే వసనంతో కప్పుకొని ఆదిబిందువు అవుతాడు. అది సృష్టికి మూలం. సృష్టి చేయాలనే సంకల్పం శుద్ధ చైతన్యములో ఏర్పడే మొదటి యోచన. తన్ను తానే చుట్టుకొనియుంటుంది.

**సూక్ష్మకర్ణిక... విభాసితం :** హృదయపద్మంలో కర్ణికపైన విద్యుత్తు మొదలైనవానిని వెలిగించే మహా ప్రకాశం.

---

# పిఠాపురం శాఖలో మాతాజీ వారి సందేశం

**(తేది 20.11.2016న శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఇచ్చిన సందేశం)**

శ్రీ రామచంద్రారెడ్డి, త్రివేణి గార్లను గురించి చెప్పవలసినది ఏమిటంటే వారే ఆశ్రమం, ఆశ్రమమే వారు అన్నట్లు జీవిస్తారు. వారు చేసే సేవను గురించి చెప్పడం వారికి ఇష్టం ఉండదు, గుప్తంగానే ఉంచుతారు. స్వామీజీ ఉన్నప్పటినుండి నేటి వరకు వారు ఆశ్రమానికి సేవ చేస్తూనే ఉన్నారు. ఈ పిఠాపురం శాఖను మీరందరూ సద్వినియోగం చేసుకొంటున్నందులకు చాలా సంతోషం. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం నుండి కూడా భక్తులు రావడం ఆశ్రమం పట్ల మీకున్న ప్రేమాభిమానాలను తెలియపరుస్తోంది. ఇతర ఆశ్రమాలవలె కాకుండా శాంతి ఆశ్రమ స్థాపనలో స్వామి ఓంకార్ యొక్క ఆశయం, ఎవరు ఏ ఉద్దేశ్యం లేదా ఆశయాలతో వచ్చారో వారికి సహకరించటమే! నిత్యం వారనేవారు ఆశ్రమానికి వచ్చినవారు వ్యర్థంగా కాలాన్ని గడపకుండా ధ్యానంలోను, సేవలోను కాలం గడుపుకోవాలి. అంతేకాదు స్వార్థరహితమైన సేవచేయాలి. ఇక్కడకు వచ్చి, మీ అమూల్యమైన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటున్నందులకు, మీ అందరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మన హృదయంలో ఉన్న శాంతిని మర్చిపోతున్నాము. పైపైనే వెతుకుతున్నాము. హృదయాంతరాలలోనికి వెళ్ళితే అసలైన శాశ్వతమైన శాంతి భగవంతుని ధ్యానించడం ద్వారా లభ్యమవుతుంది. ఇంత స్వల్పకాల వ్యవధిలో రామచంద్రారెడ్డి గారు ఇంత ఘనంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందులకు మనందరి తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. హరిఃఓమ్.



# నా మతదీక్ష

**(పూజ్యశ్రీ ఓంకార స్వామి వారి 123వ జన్మదిన సందేశం)**

నన్ను చూడవచ్చు ప్రతివానియందును భగవంతుని దర్శించుట నా మత దీక్ష. రూపమును చూచుటకు పూర్వమే నిరాకార బ్రహ్మమును చూచెదను. నేనెవరిలో బ్రహ్మమును గాంచెదనో, వారెల్లను తాము భగవత్స్వరూపులమని వెంటనే భావింపక తీరదు. బ్రహ్మము వినాయేమియు లేనప్పుడు వ్యర్థపు వాదనలతో నవసరమేమున్నది? లోపలను, వెలుపలను బ్రహ్మము నిండియుండగా ఇక ప్రశ్నలేల? సమాధానములేల? ఈ సర్వమును బ్రహ్మమయమైయుండ, మతము పేర నెట్టివాదనలైన నెందులకు?

ప్రేమ మతమునందు, ఏకత్వ దీక్షయందు, విశ్వజనీన శాసనమందు, బ్రహ్మతత్త్వమునందు, సమాధిమహిమయందు కర్ణముల కందరాని గంభీర శాంతియందు, ఉపదేశముల కగత్యము లేదు. ఉపన్యాసము లనవసరము. వాదనలకాధారముండదు, సందేహములు సహింపగా రావు. ఎవని దివ్య మానస సరోవరమునందును సంకల్పములకు నవకాశముండజాలదు.

దాని మహిమను మాటలచే వర్ణింప వీలులేదు. దాని తేజస్సు ఇట్టిదని భావనలచే గ్రహింపలేము. దాని సౌంద్యమును చిత్రముల రూపమున రంగులు వేసి తెలుపజాలము. ఆ తన్మయావస్థను సావధికమగు మనస్సు తెలుసుకొనజాలదు. దాని విభవమును చిన్నబుద్ధిచే గ్రహింపనలవి కాదు. ఓహో! సర్వము శాంతిమయము! బాహ్యాంతరములందంతటను శాంతియే! భగవన్మహా విభూతియే అది! ఎచ్చోట చూచినను బ్రహ్మమే! ప్రతి అణువునందును భగవంతుడే చూపట్టును. అనగా మేఘములందో, స్వర్గమునందో యుండు దేవుడు కాదు సుమండీ! మన హృదయసీమల నిండియుండు భగవంతుడే అతడు!

ఇట్టి బ్రహ్మ భావనను, ఇట్టి విశ్వజనీన ప్రేమవహ్నిని, సర్వమును దహించివేయు బ్రహ్మజ్ఞానమును, అపారావిచ్ఛిన్న బ్రహ్మసాగరమున మునిగి లీనమగుటకు స్వానుభవమునకు తెచ్చుకొనుటే నా మతదీక్ష; చైతన్యము, తేజము, ప్రేమ – వీనితో గూడిన సజీవమగు దీక్షయిది. నా మతదీక్షయందు సర్వమును బ్రహ్మమయము గానిదేదియు నుండజాలదు. ప్రతి దానిని దైవముగా నెంచి భాషించుట, ప్రతిదానిని దైవ రూపముగా రుచిచూచుట ఇదియే స్వర్గము; ఎన్నడో మనము చేరబోవు నామ రూపాత్మకమును, పరమేయమునగు స్వర్గము కాదు: అనివాచ్యమగు వర్తమాన కాలపు శాంతికైవల్యమే అది! ప్రేమ చైతన్యయుతమగు సజీవ మతదీక్షనాది.

నా దీక్షయందు మిత్రులు లేరు, శత్రువులు లేరు, సన్నిహితులు గాని, దూరస్థులు గాని లేరు. పాపులు గాని, సాధువులుగాని యుండరు. గురువులు లేరు, శిష్యులు లేరు, బిచ్చగాండ్రుగాని, సామ్రాట్టులు గాని యుండరు. వర్ణములును, కులములు నుండవు. జాతిమత వివక్షతయునుండదు. పిన్నలు, పెద్దలను బేధము గాని, స్త్రీ పురుష తారతమ్యము గాని, పశుపక్ష్యాది వివరములు గాని, చెట్లు, చేమలు, పెనుశిలలు, పరమాణువులు, తుదకు

చేతనములు, అచేతనములునను వ్యత్యాసములుగానినుండవు. నాతోడియైక్యభావముగాంచి వేరు చేయరాని సత్యమే బ్రహ్మమే అదై వెలుంగును.

పతితులను, దరిద్రులను నుత్సాహవంతుల చేయుట, శత్రువులుగా చూపట్టువారిని ఆలింగనమొనర్చుకొనుట, దూషణలు చేయువారిని హితులని ప్రేమించుట, అన్యాయముగా నస్పృశ్యులుగా చూడబడువారిని గౌరవించుట, ప్రతి జీవితోడను ఐక్యసంధానమును పొందుట, ఇంతేల జగమునగల ప్రతి పరమాణువు తోడను నైక్యతననుభవించుటయు నా దివ్య దీక్ష యొక్క నియమములు. పరుల క్షేమము నిమిత్తమును, జగమంతటి క్షేమము నిమిత్తమును మాత్రమే పరిమితమగు యీ శరీరములో ప్రాణమును రక్షించుటే; సుగ్రాహ్యమగు నా మతదీక్షలోని ప్రధానాంశము. సర్వ నియంతయగు జగజ్జనకుని పవిత్ర సంతానమునకు జాతి, మత వ్యత్యాసముల గణింపక, సేవయొనర్చుటలో తన్మయత నందుటే నా దీక్షయందు కేంద్ర సూత్రము!

సర్వత్రా సమత్వమును, సోదరభావము గూడ ఆత్మ తత్వమును ప్రకటించు ఈ మత దీక్ష శాశ్వతజీవియై వర్ధిల్లుగాక! ఈయనిర్వచనీయమగు విభూతియందు క్రైస్తవులెక్కడ? బౌద్ధులెక్కడ? మహమ్మదీయులెక్కడ? జైనులెక్కడ? జొరాష్ట్రియనులెక్కడ? సిక్కులెక్కడ? కాన్ఫ్యూషియనులెక్కడ? అన్నిటినీ మించి ఆస్థికులు, నాస్థికులునను విభేదమైననెక్కడ? ఇందందరును ఆ జగజ్జనకుని సంతానమే; ఆ దైవ విభుని యొక్క ప్రతిమలే; అందరును ఆ దివ్య ప్రేమ యొక్క పుంభావమూర్తులే; అందరును ఆ నిరాకార బ్రహ్మము యొక్క సాకార ప్రతిమలే; ఆయవ్యక్తతత్వము యొక్క వ్యక్తిస్వరూపములే; ఖండము నందు అఖండమును, సాకారమునందు నిరాకారమును, నామమున నామ రహితమును చూచుటే తథ్యముగా నా మతదీక్షకు పరమగమ్యము. వ్యక్తి ప్రకృతియందు అవ్యక్తబ్రహ్మతత్వమును సాక్షాత్కారము చేసికొనుటే ఈ దీక్షకు పరమాదర్శము.

ఓహో! ప్రేమ సాగరములను వర్షించి, ప్రపంచమును ఆనందమున స్నానమాడించు ఈ దీక్ష ఎంత దివ్యమైనది! శత్రువులని ఎదిరించుటగాని, మిత్రులని ఆదరించుటగాని ఎవరును లేక, అందరిని సాక్షాత్తు దైవతములుగా ప్రేమింపచూచు ఈ దీక్ష ఎంత ఘనమైనది! కేవలము మన ఆత్మ స్వరూపులనుగానెంచి, ఇతరుల సేవించుటలో మైమరచు ఈ దీక్ష ఎంత పవిత్రమైనది!

క్షుద్రజీవితమును బలిపెట్టి ఉన్నత జీవితమునకై బ్రతుకు ఈ దీక్ష ఎంత ఆత్మోద్ధారకమైనది! ప్రపంచమంతటిని మన గృహముగా భావించు ఈ దీక్ష ఎంత భవ్యమైనది! ఆహా! ప్రేమ చూపుటగాక, విశ్వజనీన ప్రేమ రూపమేయై జీవించు ఈ దీక్ష ఎంత ప్రభావంతమైనది! అందరి నేత్రములలోనుండి వీక్షించుచు, ఎల్లర కర్ణములనుండి యాకర్ణించుచు సర్వ స్వాంతముల నుండి సంకల్పించుచు, సకల హృదయములందు నుండి ఈదీక్ష ఎంత యానంద కరమైనది! ఓహో, సమస్త జగమునకు సమాన ప్రాణవాయువగు పూర్వ శ్వాసయై 'సోఽహం' అనుచునందరి శ్వాసమున బ్రవహించు యీదీక్ష ఎంత ముదావహమైనది! దైవజ్ఞప్తిచే నుజ్వలితులమై మేనుమరచుట ఎంతటి భవ్యదశ! ప్రాచ్య ప్రతీచి భేదము లేకుండా భూత భవిష్యద్వర్తమానకాలపు సమస్త సాధుసత్తములతోడను, ఋషి ప్రవరుల తోడను, నభేదత్వము ననుభవించు ఈదీక్ష



ఎంత ప్రబోధకరమైనది! మన నేత్రములు వ్రాలిన చోటులనెల్ల, మన హృదయములు నెలకొనుతావులనెల్ల మన ప్రియాత్మ తప్ప వేరు లేదని గ్రహించు ఈ దీక్ష ఎంత మనోహరమైనది! మనమెన్నటికిని ఈ చిన్న తనువులము కామనియు, మనమెప్పటికిని ఈ బుద్బుదప్రాయమగు జగత్తుచే బద్దులము కామనియు, మనము కేవలము నామరూప రహితమగు బ్రహ్మమే అనియు భావనచేయు ఈ దీక్ష యెంత యుత్సాహకరమైనది! ఇది సాక్షాత్తూ నిర్వాణమే!

ఎన్నడును మారక, వాడిపోక నశ్వరముగాక శాశ్వతమై వెలుగు ప్రేమ యొక్క వీరు వారనక ఎల్లరియెడ నొక్కరీతిగా నుండి ప్రతిఫలము నెంతమాత్రమును గోరక, మరియు విశ్వజనీనమై సమస్తమును తనయందిముడ్చుకొను ప్రేమ యొక్క దీక్షయే ఇది. ఇందుకు దక్షిణలు, కానుకలు అవసరములేదు ఇందుపదేశములుగాని యుపన్యాసములుగాని యుండవు. ఇందు మంత్రోపదేశములుగాని, దివ్యదర్శనములుగానియుండవు. ఇందు పారక్రమములుగాని, పట్టములుగానియుండవు. ఇందు పరీక్షలుగాని, యోగ్యతాపత్రములుగానియుండవు. ఇందు నిగూఢ సంఘములుగాని, రహస్యకూటములుగాని లేవు. ఇందెవరును వాగ్ధానములు చేయుటగాని, ప్రమాణములు తీసికొనుటగాని ఆవశ్యకములేదు.

మీరు చేయవలసినదంతయు మీ అజ్ఞాన పటలమును తొలగించుకొనుటయే! మీరు చేయవలసినది ఆ విశ్వజనీన ప్రేమ యొక్క విభూతియందు స్నానమాడుటే! మీరంతర్ముఖులై మీ హృదయ కుహరములందు జొచ్చి, అచ్చోట శాంతముగా నెమ్మదిగా వినవచ్చు దివ్యవాణి నాలకించుటే నమ్మశక్యముగాని భవిష్యత్కాలమునందుగాక ఇపుడే ఈ సజీవ క్షణమునందే ఆ ప్రేమ సామ్రాట్టునందు లీనమై ఐక్యసంధానమును పొందుటే మీరు చేయవలసినది. సత్యధ్వజమును దృఢముగా బట్టుకొనుడు। స్వాతంత్ర్యభేరిని మ్రోగించుడు। శాంతి పతాకమును యెత్తుడు। దివ్య మంగళగీతముల బాడుడు। నామరూపములపట్లు విడిచివేయుడు। దివ్యప్రభాకరులై ఆత్మ సాక్షాత్కార దక్షులై, ఓ శాంతియోధులారా! స్వర్గరాజ్యములోనికి విజయ ప్రస్థానమును సాగించుడు। మీరలు విశ్వవిభుని, ప్రేమనాధుని నిజ శిష్యవర్గముగాన విజయ రక్షలను దారణ చేసికొనుడు!

నిజముగ మన మతదీక్ష ఎల్ల దీక్షలలోను శ్రేష్ఠమైన మతదీక్ష! ఏలనన అది తక్కిన మతదీక్షలలో ప్రతిదానిని తనయందిముడ్చుకొనగలదు. కావున ప్రత్యేకదీక్షలనొల్లని ఈ విశ్వజనీన ప్రేమ దీక్షను బూనుదములెండు। మన దీక్ష నామరూప రహితమైనదనుట సత్యము. ఇది అంతులేనిది; ఎంత ఘనమైనదైనను నామరూపములతో కూడిన ఏ మతదీక్ష చేతను నెన్నడును బద్ధులము గాకుందుముగాక! ఏలయందురా, అనంత ప్రేమరాశి ఏ ప్రత్యేక మతదీక్ష యొక్కదైనను సంకుచితావరణలచేత బద్దమగుటగాని, నిగూఢమగుటగాని పొసగదుగదా! గనుక ప్రత్యేక మతదీక్షయను పేరునే విస్మరించి, ఈ విశ్వజనీన ప్రేమైక మతదీక్షయందు ఇప్పుడే ఐక్యమగుదుముగాక! మన హృదయములందెల్లను ఆ దివ్య ప్రేమవినా యేమియు నెన్నడుగాని, తలజూపకుందుగాక!

**ఇదియే నా మతదీక్ష !** ***ఓం! ఓం! ఓం!***

# సాధకులకు శాంతి సందేశం
# "శ్రీ ఓంకార స్వామి వారి జీవితం"

**- పూజ్య శ్రీ చిదానంద స్వామి వారు**

**(ఓంకార స్వామి శతజయంతి సంచిక నుండి)**

దివ్యాత్మ స్వరూపులారా! గడచిన జనవరి నుండి ఈ జనవరి వరకు పరమ పూజ్యనీయ శ్రీ శ్రీ శ్రీ ఓంకార స్వామివారి శతజయంతి ఉత్సవాలు నిర్వహించబడుచున్న సంగతి అందరికి విదితమే. ఇప్పుడు జరుగుచున్న ఈ సమాప్తి కార్యక్రమములలో భక్తులైన మీరంతా పాల్గొనడం నిజంగా మీరు శాంతి, జ్ఞానం అను విషయములలో ఎంత ఆసక్తి కలిగియున్నారో అర్థమవుతుంది. పూజ్య శ్రీ ఓంకార స్వామివారి శాంతి సందేశం పొందారు – వివిధ మతములలో శాంతి సాధనా మార్గమును పొందుటకు సందేశములు పొందాము. వివిధ మతములలో "శాంతి సందేశము" గ్రహించుట నేడు ప్రపంచములో చాలా అవశ్యమైయున్నది. ప్రస్తుత తరుణంలో స్వామి వారి శతజయంతి ఉత్సవములను పురస్కరించుకొని శాంతి ఆశ్రమంలో "శాంతి సందేశ" సభలు జరగడం చాలా ఆనందకరము – పూజ్య స్వామీజీవారు మనకు ప్రసాదించిన శాంతి ప్రార్థన చాలా అద్భుతమైనది. ఇది 'శాంతి'ని ప్రసాదించు ప్రార్థన మాత్రమే కాదు. అది ఒక గొప్ప మోక్ష సాధనా మంత్రం – భగవంతుని దర్శించుటకు ఒక గొప్ప సాధనం – ఆధ్యాత్మిక మార్గ దర్శనానికి (Spiritual vision) ఆధ్యాత్మిక అనుభూతి పొందుటకు ఒక గొప్ప ప్రార్థన. కాబట్టి మనము ఈ పవిత్ర సమయంలో పూజ్య స్వామివారి దివ్య మంత్రోపదేశంగా శాంతి ప్రార్థనను స్వీకరించి "నేను సర్వదా భగవత్సాన్నిధ్యాన్ని ఈ క్షణం నుండి విడవకుండా అనుభవించెదను గాక!" అన్న ప్రతిజ్ఞతో మహామంత్రమైన శాంతి ప్రార్థనను స్మరించెదము.

భగవంతుని చరణారవిందములకు స్వాగతము. నేనేమీ వ్యాఖ్యానము, ఉపన్యాసములు ఇవ్వడానికి కోరడం లేదు. పరమ పూజ్య శ్రీ ఓంకారులు దివ్య శాంతిధామమును చేరడానికి, పూజ్య శ్రీ స్వామీజీ ఓంకార్‌జీ జీవితము ద్వారా, సందేశముల ద్వారా నేను ప్రేరణ పొందినది, అనుభవించిన యదార్థ సత్యములను మీకు తెలుపుచున్నాను.

పూజ్య శ్రీ ఓంకారులు చిన్న వయసు నుండి స్వామి రామతీర్థుల వారి జీవితం ద్వారా ప్రేరణ, ఉత్తేజితము చెందిరి. స్వామి రామతీర్థులు, స్వామి వివేకానంద బోధనలతో జ్ఞానోదయం పొంది, వారి కృష్ట భక్తిని, పూర్తిగా వేదాంత విచారంగా మార్చుకున్నారు. Great enthusiastic Mathematics lecturer became Vedantic impart of Swami Vivekananda – విరక్తుడై, ఏకాంతవాసం గడిపారు. గొప్ప మహాత్ములైనారు. అటువంటి చరిత్ర చదివి, వేదాంత సందేశాన్ని విని స్వామి రామతీర్థుల వారి అభిమానిగా స్వామి ఓంకార్ మారారు. "బ్రహ్మ సత్యమ్ – జగత్ మిథ్య" "జీవో బ్రహ్మైవనాత్మన పరః" ఇది



వేదాంత అనుభూతి – దృశ్యమాన జగత్తు అంతా అసత్యం. బ్రహ్మ పదార్థం సత్యం – అలాంటి జ్ఞాన సంపన్నులైన రామతీర్థుల వారి సందేశాలతో స్వామి ఓంకారులు ప్రేరితులై – నిత్య సత్యమైనది – అఖండమైనది – ఏకమైనది అయిన "ఓంకామును" స్వీకరించి స్వామి ఓంకారులు "ఆత్మ జ్ఞానం" పొంది అద్వైత సాధన చేసి – దానిని పునాదిగా చేసుకొని, "ఓంకారము" ఏకైక తత్వముగా, ఉచ్ఛ్వాస నిశ్వాసములలో దానిని అనుభవించి, సాధించి, నిజరూప తత్వమును ఆంతర్యమున, బాహ్యమున, సర్వత్రా, సర్వవేళలా అనుభవించిరి. అదే సత్యమని గ్రహించారు – ప్రాపంచిక విషయములకు దూరమయ్యారు. వారి జీవిత విశేషములలో ఆశ్రమ స్థాపన ఒక గొప్ప సంఘటన – "ఓంకారము" నిజమైన శాంతికారక మంత్రము. కావున ఆ మహా శాంతికారక మంత్రముతో ప్రపంచ శాంతి స్థాపన ధ్యేయంగా పొందారు. మొదటి ప్రపంచ యుద్ధం జరుగుచున్న సమయం – "శాంతి" కొరకు ప్రపంచం పరితపిస్తున్న తరుణంలో 1917లో ఆశ్రమ స్థాపన చేసారు. "లోక శాంతి ప్రార్థన" అందించారు. పాశ్చాత్య దేశాలు అద్వైత సిద్ధాంతమును నమ్మవు. అలాంటి తరుణంలో జీవకారుణ్యం–పరోపకారం తత్వములకు ప్రాధాన్యమిచ్చి జగత్ వ్యవహారానికి ఆధ్యాత్మిక జీవనానికి సంబంధం ఉందని బోధిస్తూ – తోటి వారికి సహకరించండి అని బైబిలు, ఖురాను, వివేకానందులు చెప్పిన సందేశాలు మరొక్కసారి ప్రపంచానికి చాటి చెప్పినవారు, పరమగురువులు స్వామి ఓంకారులు–మానవజాతి శ్రేయస్సును, శాంతినే వారిదిగా భావించి దానిని సాధించుటకు ఆశ్రమం స్థాపించారు.

"The light of God (world is not to be disturbed) finds in the hearts of the Divine" అని, యేసు ప్రభువు చెప్పిన వాక్యాలను గుర్తు తెచ్చేవారు – "Whatsoever, we give the least to my creatures that verily thou hast done unto thee" - Jesus Christ.

జీసస్ పుట్టింది 10 కమాండ్‌మెంట్స్ ఉన్న సమయంలో. ఆ సమయంలో ఒక నియమం ఉండేది. "నీకు ఎవరైనా మంచి చేస్తే మంచి, చెడు చేస్తే చెడు" అని. ఆ సమయంలో జీసస్ చెప్పేవారు. "I have not come to fulfil the law, but to improve the law" – ఆ మార్గంలో పై సూత్రాన్ని మార్చారు. చెడు చేసిన వారికి కూడా మంచి చేయండి – అడిగిన వానికి వెంటనే హెచ్చుగా దానం చేయండి – అతి కరుణ, వినమ్రపూరితమైన మతాన్ని–మార్గాన్ని అనుసరించండి అని సెలవిచ్చారు.

పాశ్చాత్యులు భోగలాలసులు – స్త్రీ సమానత్వం అని వాదిస్తూ భౌతిక విషయాలపై శ్రద్ధ వహించి ఆంతర్య శక్తిని విస్మరిస్తారు. వారి స్వలాభం–స్వార్థమే చూసుకొంటారు–పూజ్య ఓంకారులు పాశ్చాత్యులలో ఈ భావన తొలగించుటకు, ఇతరుల దుఃఖ విముక్తికి పాటుపడటమే గొప్ప మతంగాను, నిస్వార్థ సేవ – భగవంతుని సేవగాను జీసస్ చరిత్ర, జీవితం, బోధలు ద్వారా గ్రహించారు. వాటితో ప్రభావితమయ్యారు. "Nothing is out of the eyes of God.

Everyone, every  creature is important and to be compassionate and serve His creatures of all kinds is the bounden duty of every person" is the essence of Pujya Swami Omkarji's life. “పరోపకారార్థ మిదం శరీరం” అనునది వారి జీవిత సారాంశం. జీవకారుణ్యం-స్వామి ఓంకారుల జీవిత ఆదర్శం-అందుచేతనే స్వామివారు ఆశ్రమంలో అన్నార్తులకు అన్నదానం సేవ, రోగులకు వైద్య సేవ, విద్యార్థులకు విద్యాలయములు, జ్ఞానార్తులకు, ధ్యాన, జ్ఞాన మందిరములు, శాంతి పిపాసులకు ‘శాంతి’ మందిరాలు, నిస్సహాయులకు ఆదరణ కేంద్రాలు స్థాపించుట, భగవత్స్వరూపులైన – ఆయన బిడ్డల సేవయే భగవంతుని ఆరాధనగా చేసుకున్నారు.

సాధారణంగా సేవా-భక్తి కలిసి ఉండడం కష్టం – అయినా ఓంకారులు రెండింటిని ఒకచోట కలిపారు. – క్రొత్త ఆశయాన్ని  (New vision) సాధించారు. దయ (compassion) భక్తి (Devotion), వేదాంతము-జ్ఞానము, మౌనము ధ్యానం – వీటన్నిటిని ఏకం చేసి – వాటి మార్గాలను ఇక్కడ తెరచి ఉంచారు.

వేదాంత సాధన అంటే – ధ్యానము, ప్రార్ధన, మౌనము – సద్గ్రంద పఠనము – సత్సంగముతో పూర్తికాదని – వ్యవహారిక జీవితములో కూడ భగవద్దర్శనం పొందాలని, ఆయనను గుర్తించాలని, పారమార్థిక – వ్యవహారిక జీవితాలను రెంటిని సమన్వయం చేయాలని అప్పుడే వేదాంతసాధన, ఆధ్యాత్మిక సాధన సంపూర్ణమని సెలవిచ్చారు – అది వారు సాధించారు. అందరూ సాధించాలని బోధించారు స్వామి ఓంకారులు – Practical Saint– సాధక మహాత్ములు – అనుభవైక్య స్వరూపులు – వారు అనుభవించినది మాత్రమే సెలవిచ్చారు. ఈ సమన్వయం జీవితమంతా పాటించాలి. ప్రపంచమున్నంతకాలం ఇది చాలా అవసరం – “బ్రహ్మసత్యం జగత్ మిధ్య” నిధి ద్యాసము అంతరంగిక సత్యం – వ్యవహారం సర్వం ఖల్విదం బ్రహ్మ – అంతా బ్రహ్మ స్వరూపముగా గుర్తించగలిగి – ప్రతి జీవస్వరూపాన్ని ఆరాధించగలిగినప్పుడే నిజమైన పరోపకారం సాధ్యమవుతుంది – అందు చేత స్వామి ఓంకారులు రెంటిని సాధించి – సాక్షాత్కారం పొంది – బాహ్య ఆంతరంగిక అనుభూతులను పొంది శాంతి ఆశ్రమాన్ని వర్తమాన కాలంలో రెంటిని అందించు కేంద్రముగా రూపొందించారు.

Therefore in Swamiji's life Sadhana is synthesis between East & West compassion of Christianity of West and spiritual vision of East (Bharat Varsha). This is what we find highest in vedanta & Christianity. So, Sadhaka - Sadhana may be integrated.

స్వామి ఓంకారులు ఒక పర్యాయం చెప్పారు. వారు ఆశ్రమంలో సంచరిస్తున్నప్పుడు – మొక్కలకు నీళ్ళు పోయనప్పుడు – అవి మాకు ఆహారం లేదు – నీళ్ళు లేవు – అని చెప్పినట్లు వాటి మాటలను విని, “అయ్యో పాపం నీకు నీళ్ళు పోయలేదా క్షమించు, తరువాత

*(తరువాయి భాగం 20వ పేజీలో)*



# ప్రణవము

**(శ్రీ శాంతి ఆశ్రమం శత జయంతి ఉత్సవాలు సందర్భముగా తేది.30.11.2016న కాకినాడ శాఖలో ఇచ్చిన దివ్య సందేశం)**

***- బ్రహ్మ శ్రీ చాగంటి కోటేశ్వర రావు***

ఆత్మ యొక్క సంకల్ప విశేషణం చేత ఒక ఆశ్రమం కాని, ఒక వ్యవస్థ కాని కాల పరీక్షకు తట్టుకొని ఈ భూమ్మీద మహాత్ములు ఎటువంటి సంకల్పం చేశారో అటువంటి సంకల్పాన్ని వ్యాప్తి చేయడం కోసం, ఆ సందేశాన్ని అందించడం కోసం అలా నిలబడ గలుగుతుంది.

అలా వంద సంవత్సరాల పై చిలుకు కాలగతిలో నిలబడి పూన్చుకొని ఈ శాంతి ఆశ్రమం ఇంతమందికి దివ్య సందేశాన్ని, ప్రేమైక జీవనాన్ని అందించగలుగుతోంది. ఇంతమంది మహానుభావులు ఆ ఓంకారస్వామి వారు అందించినటువంటి పరమ ప్రయోజనాత్మక మైనటువంటి సందేశం ఏది ఉందో, దాన్ని అందుకొని ఆ మార్గాన్ని అవలంభించ గలుగుతున్నారు – అంటే, వారి యొక్క తపస్సు, వారి యొక్క సంకల్పం. నూరు సంవత్సరాలు దాటినటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని చేస్తున్నటువంటి ఉత్సవాలలో, ఈ సంవత్సరం ఈ ప్రసంగం ద్వారా నేను కూడా పాల్గొనగలగడం నాకు అత్యంత ముదావహమైనటువంటి విశేషం. మనకు ఈ ప్రణవ స్వరూపం గురించి ‘వేదం’ కొన్ని విశేషాలను చెబుతోంది.

**“ఓం యశ్ఛన్దసామృషభో విశ్వరూపః । ఛన్దొభ్యోఽధ్యమృతాత్సంబభూవ। సమేన్ద్రోమేధయా స్పృణోతు। అమృతస్య దేవధారణో భూయాసమ్। శరీరం మే విచర్షణమ్ । జిహ్వామే మధుమత్తమా । కర్ణాభ్యాం భూరి విశ్రువమ్ ।”** అంటూ ఒక అద్భుతమైనటువంటి విశేషాన్ని ఆ ఓంకారం గురించి ప్రతిపాదన చేసింది. “యశ్ఛన్దోభ్యో” దాన్ని వృషభ స్వరూపము అంది. అంటే సర్వోత్కృష్టమైనటువంటి శబ్దము. దేన్నుంచి సమస్త జగత్తు సృష్టింపబడుతోందో, దేని నుండి సమస్త జగత్తు నిలబడుతుందో, దేని యందు సమస్త జగత్తు లయమై పోతుందో, అటువంటి పరమాత్మ యొక్క స్వరూపం. అటువంటి పరబ్రహ్మ యొక్క స్వరూపం అనుభవమునకు వచ్చేదే తప్ప, యదార్థంగా అది మాంస చక్షువుల చేత చూడడానికి యోగ్యమైనది కాదు. అలా యోగ్యము కానటువంటిది సర్వులకు కూడా అనుభవములో నాదస్వరూపంగా ఉంటుంది. ఈ నాదస్వరూపముగా ఏదైతే ఉన్నదో, అదే పరబ్రహ్మము యొక్క సంకేత నామం అది “ఓంకారం”. అందుకే “ఓం యశ్ఛందసామృషభో విశ్వరూపః” ఆ ఓంకారమే విశ్వంగా రూపాంతరం చెందింది. ఇలా విశ్వంగా కనపడినప్పటికీ, ‘మాయ’చే అలా కనబడినా, యదార్థమునకు పరబ్రహ్మమే సత్యమైయున్నది. ఆ పరబ్రహ్మము యొక్క

ఉనికి లేనినాడు, మాయాస్వరూపమైన ఈ జగత్తు లేనే లేదు. కాబట్టి "ఓం యశ్చందసా......బ్రహ్మణః కోశోఽసి మేధయా పిహితః । శ్రుతం మే గోపాయ । ఓం శాన్తి శాన్తి శ్శాంన్తిః ॥" అని ప్రార్థన చేసింది శృతి (వేదం).

అటువంటి ఓంకారము ఏది ఉన్నదో, అది నాదస్వరూపమై ఉన్నది. దాని నుండి సమస్తములైన శబ్దములు ఉత్పన్నమౌతున్నాయి. సమస్తమైనటువంటి శబ్దములు ఉత్పన్నమవడానికి మూలమైనటువంటి నాదస్వరూపమైనటు వంటి ఈ ప్రణవము, ఆ ఓంకారము, ఏది ఉన్నదో, ఆ ఓంకారము నాకు సమస్త కాలములయందు అనుగ్రహించ గలిగినదై, పరబ్రహ్మము యొక్క తేజోరూపమై నిలబడుగాక! దాని యొక్క అనుగ్రహ విశేషం చేత నా నోటి వెంట సర్వకాలములయందు అమృతతుల్యమైనటువంటి వాక్కులు మాత్రమే వచ్చును గాక! నా గురువులు నాకు పరమ ప్రేమతో అందించినటువంటి సందేశము ఏది ఉన్నదో, వారు అందించినటు వంటి పాఠము ఏది ఉన్నదో, అది భద్రముగా నా కర్ణముల యందు వినబడుగాక! ఆ ఓంకారమే నన్ను అమృతతుల్యుడను చేయును గాక! నేను ఆ ఓంకారమును కంఠము నందు ధరించుచున్నాను. ఎలా ధరిస్తున్నాను అంటే, ఒక కత్తి ధరించాలి అనుకొన్నటువంటి వాడు తప్పకుండా దానికి ఒక ఒరను ధరించవలసి ఉంటుంది. కత్తిని కత్తిగా ఒంటికి కట్టుకోరు. కట్టుకుంటే అది తన ఒంటినే కోస్తుంది. కత్తిని ధరించాలనుకొన్నటువంటివాడు, ఒక ఒర పెట్టుకొని ధరిస్తాడు. అలా "బ్రహ్మణః కోశోఽసి మేధయా పిహిత" నేను ఆ పరబ్రహ్మమును అనుభవములోనికి తెచ్చుకొనుట కొరకు, ఆ పరబ్రహ్మమును ధరించుట కొరకు, ఈ ఓంకారమును కోశమునగునట్లు స్వీకరిస్తున్నాను. ఆ పరబ్రహ్మము యొక్క కోశమే పరబ్రహ్మమనబడేటటువంటి కత్తి దాచడానికి ఉపయోగపడేటటువంటి ఒరకు మారుపేరు ప్రణవః అటువంటి "ప్రణవము" ఏది ఉన్నదో, "శ్రుతం వే గోపాయ!" మేము విన్నటు వంటి భద్రమైన వాక్కులు, గురువులు అందించినటువంటి జ్ఞానము, ఋషులు మహోదారులై అందించినటు వంటి శృతి ఇవి ఏవి ఉన్నవో, వాటిని రక్షించుగాక! "శ్రుతం మే గోపాయ!" దాని చేత లోకమునందంతటికి కూడా "శాంతి" లభించును గాక! ఓం శాంతిః శాంతిః శాంతిః! అని మూడు మార్లు చెబితే, అది పరమ సత్యము అని గుర్తు.

**సమర్పణ కర్త్రి :**
**- శ్రీమతి శివకుమారి**

(సశేషం)



# పూజ్య జ్ఞానేశ్వరి మాతాజీవారి దివ్య సందేశం

**(కాకినాడలో సత్సంగం - 21.10.2016)**

నేడు మేము ఇక్కడికి రావడానికి ముఖ్య కారణం మీ అందరికీ బోధచేయడానికి కాదు. శ్రీమతి ప్రభావతి నిర్వహించే ఈ సత్సంగ భక్తులనందరిని చూడడానికి మరియు మీ సత్సంగములో మీకు బోధించబడే విషయాలను మీ నోటనుండి వినడానికి వచ్చాను. ప్రభావతి తన సాధనను కూడా మరచిపోయి మీకు ఈ విధంగా ప్రతిరోజు సత్సంగం జరుపుట చాలా విశేషకరమైన విషయం. ఆమె మీకు సత్సంగంలో బోధిస్తున్న విషయాలను మీరు మీ నిత్య జీవితములో ఎంత వరకు ఆచరణలో పెడుతున్నారో అది ఎవరంతట వారు ఆలోచించుకోవాల్సిన విషయం. శ్రవణంతో పాటు మననం ముఖ్యం. ఎంతో పూర్వజన్మ సుకృతం వుండబట్టే మీరు నేడు ఈ సత్సంగానికి రాగలుగుచున్నారు. కాబట్టి ఈ సత్సంగం వలన మీ జీవితములో మార్పు రావాలి. మిమ్మల్ని చూస్తున్నందుకు ఆనందంగా వుంది.

ఈ మధ్యనే నవరాత్రులు జరుపుకున్నాం. ఆ సందర్భంలో శ్రీ రామకృష్ణ ప్రభలో అమ్మా! నీ మహిమలు ఎరుగతరమా! అన్న కథ మీకు చెప్పతలచాను. ఒక పేద బ్రాహ్మణుడు. అతనిని ప్రతి ఏడాది వచ్చే దుర్గా నవరాత్రి ఉత్సవాలను తన ఇంట ఒక్కసారైనా జరిపించి అమ్మను కడు ప్రీతితో పూజించుకోవాలనే తపన వెంటాడుతుండేది. ఏళ్ళు గడుస్తున్నాయి. ఒక నవరాత్రుల సందర్భంలో అనుకోని విధంగా అతనికి దుర్గా దేవి విగ్రహం, పూజకు కావలసిన సరకులు అన్నీ సమకూరాయి. అతనికి మిక్కిలి ఆశ్చర్యము కలిగినది. భగవంతుడు ఈ విధంగా అనుగ్రహించినందులకు. ఇక శారీరక శ్రమ చేయడానికి తన ఒక్కగానొక్క కూతురైన సర్వమంగళను పిలవడానికి ఆమె అత్తగారింటికి వెళ్ళి అడగగా వారు నిరాకరించారు. నిరుత్సాహంతో ఆ బ్రాహ్మణుడు కొంతదూరం వెళ్ళిన తరువాత, "నాన్నా!" అన్న పిలుపుతో వెనుతిరిగెను. "అయ్యో! అత్తవారింటి అనుమతి లేకుండా ఇల్లు వదలి రాకూడదు ఎందుకొచ్చావు తల్లి!" అని కుమార్తెను ప్రశ్నించెను. "లేదు నాన్న అనుమతి తీసుకొనే వచ్చాను. ఈ పనివాడిని కూడా వెంటబెట్టుకొని వచ్చాను" అని ఆమె పలికెను. ఆ పనివాడు, "గౌరవనీయ బ్రాహ్మణుడా! సర్వమంగళ ఎవరనుకుంటున్నావు సాక్షాత్తూ దుర్గాదేవి" అనెను. అత్తింటివారు తమ కుమార్తెను ఎంత గౌరవముగా చూచుకుంటున్నారో అని పొంగిపోయాడు ఆ పేద బ్రాహ్మణుడు. నవరాత్రులు వైభవంగా నిర్వహించారు సర్వమంగళ సహాయంతో. విజయదశమి రోజు అమ్మవారికి అటుకులు, తియ్యటం, పెరుగుతో చేసిన ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించాడు ఆ బ్రాహ్మణుడు. ఇంతలో సర్వమంగళ తనకు ఎంతో ఆకలిగా వుందని, అమ్మకు నైవేద్యం కోసం పెట్టిన ప్రసాదాన్ని తినడం ప్రారంభించింది. నైవేద్యం ఎంగిలి అయినదని, ఆగ్రహం కట్టలు తెంచుకున్న తండ్రి పో! ఇక్కడి నుండి అని అరిచాడు. అవమాన భారంతో సర్వమంగళ

ఒక్క ఉదుటున లేచి పనివానితో కలసి బయటకు వెళ్ళిపోయింది.

కాసేపటికి జరిగిన తప్పు తెలుసుకున్న బ్రాహ్మణుడు కూతురి అత్తింటికి వెళ్ళెను క్షమాపణ కోరుటకు. కాని అక్కడ తెలుసుకున్న నిజం తన కూతురు పుట్టింటికి రాలేదని, అత్తవారింటిలోనే ఉన్నదని. అయితే తన ఇంటికి వచ్చినది స్వయంగా దుర్గామాతే! పనివాడు చెప్పినదే సత్యం. అయ్యో! కానీ గ్రహించలేకపోయాను, దుర్గామాతను నిందించాను, అవమానం చేశానన్న వేదనతో స్పృహ తప్పిపడిపోయాడు. ఈ కథలోవలె మనం ఎంతో శ్రమిస్తున్నాము. కాని చివరికి భగవంతుడు అనుగ్రహాన్ని గ్రహించలేకపోతున్నాం. మాయలో పడిపోతున్నాం! కాబట్టి ఎరుకతో మనం ఎపుడూ వేచిఉండాలి! ఆయన అనుగ్రహం ఎప్పుడైన లభిస్తుంది!

అలాగే శిల్పి – మూడు బంగారు విగ్రహాలు కథలో మూడవ విగ్రహం వలె వింటున్న విషయాలను హృదయంలో పదిలపరచుకోవాలి. తర్వాత ఆచరణలో పెట్టుకోవాలి. అందుకే ఆ మూడో విగ్రహానికి విలువకట్టలేము. మన ఈ సత్సంగం యొక్క ప్రయోజనం కూడా అదేకావాలి. మంచిగా ఉండి, మంచి చెయ్యండి అని ఓ మహానుభావుడు అన్నాడు. అదే చివరికి మనతో వచ్చేవి. ఎంత కోటీశ్వరుడైనా వెళ్ళేటప్పుడు తీసుకొని వెళ్ళేది కోట్లు కాదు, కేవలం తను చేసిన మంచి, చెడులు మాత్రమే. కాబట్టి అట్టి వివేకాన్ని భగవంతుడు మనందరికి ప్రసాదించునుగాక అనేదే నేటి మన సత్సంగం యొక్క సారాంశం. మనలో సత్ సంకల్పాలు ఉంటే, భగవంతుడు కూడా అనుగ్రహిస్తాడు. కాబట్టి మనలో సదా సత్ సంకల్పాలను చేసుకోండి! హరిఃఓమ్

**శ్రీ సురేంద్ర రాజుగారికి ప్రేరణ కల్గించిన ఆశ్రమ వాతావరణం, కార్యక్రమాలు :**

కుల, మత, జాతి, దేశ బేధాలకు అతీతంగా అన్ని మతాలను అన్వయించే విధంగా విశ్వశాంతి చిహ్నం స్వామీజీ రూపొందించారని, అదే విధంగా ప్రపంచ వాతావరణానికి చాలా అవసరమైన లోకశాంతి ప్రార్థన అందించారని, అందుకే వారి సత్సంగంలో నిత్యం ఈ ప్రార్థనను స్మరిస్తున్నామని అన్నారు. అదే విధంగా శతాబ్ది ఉత్సవాలను జరుపుకొంటున్న శాంతి ఆశ్రమం, ఇంతవరకు ఎందరో మహాత్ములు తమ తమ సాధనలు చేసుకొని తర్వాత వారి వారి స్థానాలలో చక్కటి ఆశ్రమాలను, కేంద్రాలను నెలకొల్పుకొనుటకు కేంద్రబిందువని వర్ణించారు. దేశ విదేశాల నుండి ఎందరో సాధకులు, సన్యాసులు, చివరికి పామరులు కూడా వచ్చి చక్కగా ధ్యానము, ఏకాంతవాసము, గ్రంథపఠనము చేసుకొనుటకు అనుకూలమైన కుటీరాలు నిర్మించి ఉన్నారని పలికిరి.

తనకు వ్యక్తిగతంగా, అక్కడ వ్రాసివున్న సూక్తులు నిత్యమూ ప్రేరణ కలిగిస్తూ వుంటాయని చెప్పిరి. శాంతి ఆశ్రమానికి వెళ్ళితే శాంతిగా ఉండాలి, భగవంతుడిని గురించే ఆలోచించాలి. అదే అక్కడకు వెళ్ళినందుకు ప్రయోజనం అని తరచూ మాతాజీ వారు గుర్తు చేస్తూవుంటారు.



అదేవిధంగా ఎక్కడ ఉన్నామో, ఏ పనిలో ఉన్నామో అందులోనే పూర్తిగా ఏకాగ్రమై వుండాలి. అనే మాతాజీ మాటలు తనను వెన్నంటి వున్నాయనిరి. ఆశ్రమం ఎంతో సరళమైన నిబంధనలతో నడుపబడుతోంది. ఊరికి వెళ్ళుతున్నామమ్మా అంటే "అప్పుడే ఏంటి తొందర! ఇంకో రెండు రోజులు వుండి వెళ్ళవచ్చుకదా," అనే మాతృహృదయం ఇక్కడ మాత్రమే లభిస్తోంది. మాతాజీవారి సందేశాలు చాలా సరళంగా ఉండి సూక్ష్మమైన సత్యాల్ని బోధిస్తుంటాయి. కాబట్టి వారి మాటలను హృదయంలోనికి తీసుకోగలిగితే మన జీవితాలే మంచిగా మారిపోతాయి. అదే విధంగా ఆశ్రమంలో నిత్యం జరిగే కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు అన్నీ మన సాంప్రదాయాన్ని కొనసాగించే విధంగా ఉన్నాయి. విశేషంగా ఓంకార్ స్వామి జన్మదినం జనవరి 21న ప్రతి సంవత్సరం 30 వేల మందికి పైగా ఏ ఆహ్వానము, ప్రకటనలు లేకుండానే స్వామీజీ పుట్టిన రోజు వారి వారి పుట్టిన రోజన్నంత ఆనందంతో వచ్చి ఆశ్రమాన్ని దర్శించి వెళ్ళుట నిజంగా ఒక అద్భుతమైన దివ్య దృశ్యమే! ఓంకార్ మరణించాడు కాని ఓంకారం మీ అందరిలోను జీవిస్తూనే ఉంది అన్న స్వామి మాటలు అక్షర సత్యం అన్నది అనువణువున వారి భక్తులకు అనుభూతిలోకి వస్తూనే ఉన్నది!

**హరిఃఓమ్.**

---

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి !

- శాంతి పత్రిక ప్రతినెలా 1,2 & 3 తేదీలలో పోస్టు చేయబడును.
- సం॥ర చందా రూ. 100/–, జీవిత చందా రూ. 1000/– (12 సంవత్సరముల వరకు మాత్రమే). M.O. ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.
- M.O. ఫారంలో దిగువ For Communication భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.
- చందా కాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొంటే మంచిది.
- అడ్రసు మార్పును ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి.
- చందా వివరములు తెలుపని యెడల సొమ్మును విరాళముగా జమ చేయబడును.

**కార్యదర్శి, శాంతి ఆశ్రమం (PO)**
వయా శంఖవరం–533 446, తూ॥గో॥ జిల్లా.

# స్వామిని వినమ్రానంద వారి సందేశం

**(తేది 20.11.2016న శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పిఠాపురం శాఖలో ఇచ్చిన సందేశం)**

స్వామి ఓంకార్ ఈ పిఠాపురంలో అవతరించారు. ఇది వారి స్వగ్రామం. వారి జ్ఞాపకార్థంగా శ్రీ రామచంద్రారెడ్డి దంపతులు ఇక్కడ ఈ శాఖను నడుపుచున్నారు. ఇక్కడ అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. అంతేకాకుండా దత్తాత్రేయ అవతారమైన శ్రీ పాదవల్లభుడు కూడా ఇక్కడే అవతరించాడు. ఇటువంటి ఈ పుణ్యక్షేత్రంలోనే స్వామి ఓంకార్ అవతరించడం పుణ్యకార్యం కోసమే! స్వామీజీ స్వామి రామతీర్థ ప్రభోదాలకు ఉత్తేజం పొంది, హిమాలయాలలో తపస్సు చేసి భగవత్ ప్రేరణతో కీకరారణ్యం అయిన తోటపల్లి కొండలలో మొదట శాంతి ఆశ్రమాన్ని స్థాపించారు. ఓంకారాన్ని ఎపుడూ అనుసంధానం చేసేవారు. సాధన, సేవ రెండింటిని ఆశ్రమంలో నెలకొల్పారు.

స్వామి రామతీర్థ మానవులను నాలుగు విధాలుగా విభజించారు.

**ఖనిజ జాతి మానవులు :** కేవలం తమ శరీరానికి, మనస్సుకు, బుద్ధికి ఏదైతే ఆనందాన్ని కలిగిస్తుందో ఆ పనులు మాత్రమే చేస్తారు. ఈ కోవకు చెందినవారు భార్య, పిల్లలు, బంధువుల సంక్షేమం కూడా వీరి దృష్టిలో ఉండదు. నీరో చక్రవర్తి రోమ్ నగరాన్ని దావాగ్నికి గురిచేసి వినోదించాలనే కోరికతో తగులబెట్టించి, ఒక పర్వతం ఎక్కి వయోలిన్ వాయించుకుంటూ ఆ దృశ్యాన్ని ఆనందించాడట.

**వృక్షజాతి మానవులు :** వీరుకేవలం తన భార్య, పిల్లలకు మాత్రమే పరిమితమవుతారు. కనీసం తల్లిదండ్రులు, అక్కచెల్లెలు కూడా అవసరం లేదు. ఈ రకం మానవులు నేడు ఎక్కువగా వుండడం వలనే మన ప్రాంతంలో వృద్ధాశ్రమాల సంఖ్య పెరుగుతోంది.

**పశుజాతి మానవులు :** వీరి పరిధి వారి కుటుంబము, కులం వరకు వ్యాపించి ఉంటుంది. తమ కులం వరకే మేలు చేస్తారు, ఇతర కులస్తులకు కీడును ఎంచుతారు.

**మానవులు :** కుల వ్యవస్థను దాటి దేశం వరకు వ్యాపిస్తుంది వీరి పరిధి. నా దేశము, దాని రక్షణ, శ్రేయస్సు అని దేశభక్తిని కలిగి ఉంటారు. వీరు వారి దేశ పరిధిలో మంచి వాళ్ళే కానీ అదే సమయంలో ఇతర దేశస్తులతో యుద్ధాలకు దిగి మారణ హోమాన్ని సృష్టిస్తారు.

**దివ్యపురుషులు :** వీరు పై నాలుగు రకాల వాళ్ళకంటే పూర్తి భిన్నంగా ఉంటారు. వీరిని సూర్యకిరణాలతో పోలుస్తారు. సూర్యుడు తారతమ్యం లేకుండా విశ్వమంతా వ్యాపించి ఉంటాడు. ఈ కోవకు చెందిన వారి ఆత్మ విశ్వమంతా వ్యాప్తిచెంది ఉంటుంది. విశ్వాత్మ భావనలో ఉంటారు. వీరు సరళరేఖవలె అనంతంగా ఉంటారు. అటువంటి కోవకు చెందినవారే



స్వామి ఓంకార్. ఎవరికి ఏ సాధన ఇష్టమో, ఏ గురువు ఇష్టమో అలా సాధన చేసుకోమన్నారు. వేద మంత్రం "నీలతోయద మధ్యస్తం..."లో చెప్పినదే స్వామీజీ శాంతి ప్రార్థనలో చెప్పారు. ధ్యానం హృదయ స్థానంలో చేయమన్నారు. అది పుండరీకుడు వసించే స్థలం. చిన్న కాంతి పుంజము ద్వారానే విశ్వమంతా పనిచేస్తోంది. అది కంటికి కనిపించదు. ఆ శక్తి అందరిలోను పనిచేస్తోంది. నాసా వాళ్ళు నేడు చెపుతున్నారు ఓంకారం సూర్యుడిలో వినిపిస్తోంది, ఓంకారం నుండే అన్నీ వచ్చాయని మన ఋషులు ఏనాడో చెప్పారు. వారు ఆ సూక్ష్మమైన హృదయం ద్వారానే ఇవన్నీ తెలుసుకున్నారు.

**"ఆత్మాన మరణింకృత్వా ప్రణవం చోత్తరారనీం"** అంటూ జ్యోతి ప్రజ్వలన చేసేవారు. భౌతికంగా చూస్తే దీపారాధనలో ఉపయోగించే ఆవునూనె, నువ్వుల నూనె, కొబ్బరినూనె, విప్పనూనె మరియు ఆముదం వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. అలాగే అంతరార్థం చూస్తే ఆత్మ అనే అరణిని ప్రణవంతో అనుసంధానం చేసి పరమాత్మను తెలుసుకోవాలి. "సర్వశక్తి పనిచేయుచున్నది జీవుడిని విశ్రమింపనిమ్ము" అని స్వామి ఓంకార్ అంటారు. ఈ భావనతో మనలోని అహంకారాన్ని తొలగించి ఎపుడైతే ధ్యానము చేస్తామో అపుడు శాంతి లభిస్తుంది. ధ్యానానికి అనేక మార్గాలు చెప్పబడినవి కాని లక్ష్యం మాత్రం ఒక్కటే! ధ్యానం చిత్త శుద్ధితో చేయాలి.

శాంతి ప్రార్థనలో చెప్పినట్లు, మనస్సులకు మనస్సు, శ్వాసలకు శ్వాస, ప్రాణములకు ప్రాణము అంటే అన్నింటి వెనుక ఉండి ఆడించే ఆ శక్తి ఒక్కటే! అదే బ్రహ్మం. ఇది తెలుసుకున్ననాడే పరమశాంతిని పొందుతాము. సత్యం, తపస్సు, నిష్కామకర్మ ద్వారా ఆ బ్రహ్మాన్ని పొందగలము. అదే పతంజలి మహర్షివారు యమ, నియమ, అసన, ప్రాణామాయ ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అన్నారు. ధ్యానానికి ముందు ఆరు అంశాలను సిద్ధించుకోవాలి. అదే విధంగా గీతలో **"అద్వేష్టా సర్వ భూతానాం మైత్రః కరుణ ఏవచ"** అని భక్తుని లక్షణాలు చెప్పాడు. ధ్యాన యోగికి కూడా ఆ లక్షణాలను అలాగే అన్వయించవచ్చును. ఆ లక్షణాలను సంపాదిస్తే ధ్యానంలో మనస్సు నిలబడుతుంది. అయితే ఈ గుణాలను సంపాదించుకున్న తర్వాత, ధ్యానం చేయాలా అన్న ప్రశ్న ఉదయించవచ్చు. ధ్యానము మరియు ఈ గుణాలను సాధించుకోవడం లేదా ఆర్జించుకోవడం సమాంతరంగా సాగాలి. అంటే ధ్యానం చేస్తూ దానితో పాటు సత్యం, తపస్సు, నిష్కామ కర్మ కూడా చేయాలి. ధ్యానంలో ఆటంకాలు కలుగు చున్నప్పుడు ప్రతిపక్ష భావనతో విచారణ చేయాలి. ఉదా॥ కోపం కలిగితే, నా మనస్సు శాంతిగా ఉండాలి, పవిత్రంగా ఉండాలి అని భావన చేయాలి. అపుడు యమ నియమాలు అన్నీ అలవడి ధ్యానం కుదురుతుంది. ఆ తర్వాత కోర్కెలు లేకుండా ధ్యానం చేస్తే గురువు అహంకారం అనే పొరను తొలగిస్తాడు. అపుడే నిజమైన ధ్యాన స్థితి కలుగుతుంది.

ఆ ధ్యాన స్థితి నిరంతరం ఏ పనులు చేస్తున్నా ద్వంద్వాలకు స్పందించకుండా, సమస్థితిలో మనస్సును వుంచి వ్యవహరిస్తే సమాధి స్థితి కలుగుతుంది.

తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణమున అందరును నీ దివ్య తేజస్సును గ్రహింతురుగాక! దీని యొక్క అంతరార్థం తూర్పు అంటే పుట్టుక, పడమర అంటే మరణం, దక్షిణం అంటే విషయ వస్తువులలో ఇరుక్కోకుండా, ఉత్తరం అంటే తరించి వెళ్ళటము అని అర్థం. దివ్య తేజస్సు అనేది భౌతికమైనది కాదు. ఆధ్యాత్మిక కాంతి పుంజం. అది సర్వత్ర వ్యాపించి ఉన్నది. అటువంటి దివ్య తేజస్సును గ్రహించడానికి స్వామీజీ అనేక మార్గాలు తెలిపారు. అవి సోహం - ఉచ్ఛ్వాస నిశ్వాసలలో నేనే ఆ పరమాత్మను అన్న ఎరుకను కలిగి వుండుట మరియు ఓంకార జపము. హరిఃఓమ్

---

***(12వ పేజీ తరువాయి)***

నీళ్ళు పోయించి ఆహారం ఇస్తాను - అని వెళ్ళిపోను. వాటికి వెంటనే నీరు పోయించి, అవి ఆనందముతో మాకు హాయిగా ఉంది - ఆకలి తీరింది అని చెప్పిన తరువాతనే నేను అక్కడ నుండి కదలగలను - అప్పుడే నేను ఆనందం పొందగలను" అని చెప్పారు. "ఆ విధంగా నేను భగవత్సన్నిధిని అనుభవించి - ఆనందాన్ని పొందుతున్నాను" అని చెప్పారు. ఇది నిజంగా ఎంత అద్భుత విషయం - అటువంటి బ్రహ్మనిష్ఠ హృదయం ఉండగలదా?

కావున సాధకులందరూ ఈ పవిత్ర ఉత్సవ సమయంలో అన్ని మతములకు అన్ని కాలములకు - జాతులకు - సకల సృష్టి జీవరాసులకు ఆధారమైన ఏకైక పరమాత్మ స్వరూప తత్వములో కారుణ్యం-ప్రేమ-సహకారం-ఆధ్యాత్మిక జీవితానికి-వ్యవహారిక జీవితానికి సోపానములుగా గుర్తించి - నిజమైన సాధనతో - సాధక జీవితాన్ని ప్రారంభించి శ్రీ స్వామి ఓంకారులకు ఆదర్శంగా నిలుచుటకు ప్రయత్నించుదము గాక!

**ఓం! ఓం! ఓం!**

---

కబీర పానీ హౌజకా
దేఖత గయా బిలాయ్!
ఐసే హీ జీవ జాయగా
కాలజు పహుంచా ఆయ్

దోసిట్లో నీళ్ళవలె ఆయుష్షు నానాటికి కారిపోతూ ఉంది. శరీరం కర్పూరం వలె కట్టెదుట కరిగిపోతూ ఉంది. నాయనా! దీపముండగానే యిల్లు చక్కబెట్టుకోరాదా?

- సంత్ కబీర్



# శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది ఉత్సవాలు

**ది. 21-01-2016 నుండి 21-01-2017 వరకు**

## ఆహ్వానము

**ది. 17-01-2017 నుండి 21-01-2017 వరకు ముగింపు ఉత్సవాలు**

దివ్యాత్మ స్వరూపులారా!

**"అశాంతస్య కుతః సుఖం"** అని గీతాచార్యులవారు అన్నట్లు, శాంతి లేని వారికి సుఖం ఎక్కడ ఉంటుంది? ప్రతి జీవి శాంతిని ఆశిస్తుంది. "ఏకోవశీ సర్వభూతాంతరాత్మ" అన్నట్లు సర్వజీవుల యందుండు పరమాత్మను దర్శించినప్పుడు శాంతి లభిస్తుంది. స్వామి రామతీర్థ వారి దివ్య ప్రేరణతో ఓంకార స్వామివారు, వ్యక్తి శాంతి ద్వారా ప్రపంచ శాంతిని స్థాపించే ఉద్దేశ్యంతో 1917వ సం॥లో తోటపల్లి కొండలలో 'శ్రీ శాంతి ఆశ్రమం' స్థాపించడం జరిగినది. భక్తుల యొక్క ఆకాంక్ష మేరకు ఓంకార స్వామీజీ ప్రపంచ వ్యాప్తంగా అనేక శాంతి కేంద్రాలను స్థాపించిరి. పూజ్య స్వామీజీ తన భక్తులకు శాంతి ప్రార్థన క్రమం తప్పకుండా చేయమని, వారి ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా శాంతిని ఎల్లవేళలా పొందమని చెబుతూ ఉండేవారు.

శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది ఉత్సవాలు తేది 21.1.2016న ప్రారంభించబడిన నాటి నుండి మాతృ ఆశ్రమం మరియు ఆశ్రమ శాఖలు పిఠాపురం, కాకినాడ, విశాఖపట్నం, కోటగిరి (నీలగిరి జిల్లా, తమిళనాడు) లలో వివిధ ఆశ్రమ పీఠాధిపతులు, పండితులు, ఆచార్యులు వారి దివ్య సందేశములను అందించిరి. వివిధ మాతాచార్యులు సర్వమత సామరస్య శాంతి సందేశములను అందించిరి. ఈ శత సంవత్సర వేడుకలలో వివిధ యోగ సాధనా శిబిరములు, ధ్యాన శిబిరములు, అనేక సాధనా సప్తాహములు, శతావధానము, వివిధ సాంస్కృతిక కార్యక్రమములు, వైద్య శిబిరములు జరిగినవి. ఈ సందర్భములో వస్త్రదానము, అన్నదానము భారీ ఎత్తున సంవత్సరం పొడవునా జరుపబడినవి.

జనవరి 21, 2017 నాటికి శాంతి ఆశ్రమము వంద సంవత్సరములు పూర్తి చేసుకొనే సందర్భములో **బ్రహ్మలీన పరమపూజ్య శ్రీశ్రీశ్రీ ఓంకారస్వామి వారి దివ్య ఆశీస్సులతో, పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి ఆధ్వర్యంలో** ది. **17.1.2017** నుండి **21.1.2017 వరకు ముగింపు ఉత్సవాలు** జరుపబడును. **పరమపూజ్య శ్రీ స్వామిపద్మనాభానంద సరస్వతి,** ప్రధానకార్యదర్శి, దివ్యజీవన సంఘం ఋషికేష్ వారి అధ్యక్షతన నిర్వహించబడే ఈ ముగింపు ఉత్సవాలలో ఆశ్రమ భక్తులు, సాధకులు మరియు జిజ్ఞాసువులు పాల్గొని జయప్రదం చేయగోరుచున్నాము. లోకా సమస్తా సుఖినో భవంతు!

**- శ్రీ శాంతి ఆశ్రమ యాజమాన్యం**

## కార్యక్రమములు :

| | |
|---|---|
| **ది. 16.01.2017 (సోమవారం)** | ఓంకార్ మందిరం ముందు **పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి** |
| సా॥ గం॥ 4.30 ని॥లకు | **మాతాజీ** వారిచే ప్రణవ పతాక ఆవిష్కరణ |
| **ది. 17.01.2017 (మంగళవారం)** | శ్రీ శాంతి గణపతికి, శాంతి స్థూపము నందు |
| ఉ॥ గం॥ 5.30 ని॥లకు | **ఓంకార స్వామీజీ** వారికి పుష్పమాలాంకరణ. |
| ఉ॥ 6.00 గం॥లకు | అఖండ నామ సంకీర్తన – ప్రార్థన మందిరం అవధూత భక్త మండలి. మల్లవరం, చేబ్రోలు వారిచే (ది. 22.01.2017 వరకు) |
| ఉ॥ గం॥ 9.30 ని॥లకు | వేదపారాయణం – ఓంకార్ మందిరము బ్రహ్మశ్రీ **శ్రీ ద్విభాష్యం సీతారామమూర్తి** వారి బృందం. |
| ఉ॥ గం॥ 10.30 ని॥ల నుండి 12.00 గం॥ల వరకు | దివ్య సందేశములు ఓంకార మందిరము |
| అధ్యక్షులు : | **పూజ్యశ్రీ పద్మనాభానంద సరస్వతి,** ప్రధాన కార్యదర్శి దివ్యజీవన సంఘం, ఋషీకేశ్ |
| ముఖ్య అతిథి : | **పూజ్యశ్రీ కంభంపాటి పార్వతి కుమార్** అంతర్జాతీయ అధ్యక్షులు, జగద్గురు పీఠం, విశాఖపట్నం. |
| మ॥ గం॥3.00–5.30 ని॥ల వరకు | అష్టాదశ వీణా సమ్మేళనం (శాంతి వేదిక) వైణికోపాధ్యాయ, బహువీణా సమ్మేళనకర్త శ్రీ వి.వి. రామన్, చెన్నై, వారి శిష్యులు శ్రీ శాంతి ఆశ్రమం కాకినాడ శాఖ |
| సా॥ 6 గం॥ల – 7.30ని॥ల వరకు | దివ్య సందేశములు, ఓంకార్ మందిరము |
| ముఖ్య అతిథులు : | **పూజ్యశ్రీ స్వామి పద్మనాభానంద సరస్వతి ఋషీకేశ్** **పూజ్యశ్రీ స్వామిని నిర్విశేషానందగిరి** శ్రీ సద్గురు సేవాశ్రమం, వంగళపూడి |
| **ది. 18.01.2017 (బుధవారం)** | దివ్య సందేశములు, ఓంకార్ మందిరము |
| ఉ॥ గం॥ 10.30 ని॥ల నుండి మ॥ 12 గం॥ల వరకు | |
| ముఖ్య అతిధి: | **పూజ్యశ్రీ స్వామి పరిపూర్ణానందగిరి** పీఠాధిపతి, శ్రీ వ్యాసాశ్రమం, ఏర్పేడు |
| మ॥ 3 గం॥ నుండి 4.30ని॥ వరకు | అన్నమాచార్య కీర్తనలు – శాంతి వేదిక **శ్రీ కరుటూరి వెంకట శ్రీనివాసరావు గారు,** గాయకులు సనాతన హిందూ ధర్మ ప్రచారకులు, అంకంపాలెం. |



| | |
|---|---|
| సా॥ 5 గం॥ – 6.15ని॥ వరకు | దివ్య సందేశములు, ఓంకార్ మందిరము |
| ముఖ్య అతిధి : | **పూజ్యశ్రీ స్వామిని శీలానంద మాతాజీ** ఆధ్యాత్మిక అధిపతి,చిన్మయారణ్యం, ఎల్లాయపల్లె |
| రాత్రి 7 గం॥ – 8.30 ని॥ వరకు | యోగ ప్రదర్శన, జలదీప్, సాంస్కృతిక కార్యక్రమాలు శాంతి వేదిక, రామ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు (యోగ చైతన్యారామం, విజినిగిరి) |
| **ది. 19.01.2017 (గురువారం)** | శతరుద్రీయం (అభిషేకం) శ్రీ విశ్వనాథ మందిరం |
| ఉ॥ 8 గం॥లకు | **శ్రీ ఓలేటి ప్రభాకరరావు గారి బృందం,** అన్నవరం దేవస్థానం |
| సా॥ 4.00 గం॥లకు | సమాచార కేంద్ర భవనం ప్రారంభోత్సవం పూజ్యశ్రీ **పద్మనాభానంద సరస్వతి వారితో** |
| సా॥ 5 గం॥ – 6.30 ని॥ వరకు | దివ్య సందేశములు, ఓంకార్ మందిరము |
| ముఖ్య అతిధి : | **పూజ్య శ్రీ స్వామి స్మరణానందగిరి** ప్రధాన కార్యదర్శి, యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా, రాంచీ |
| రాత్రి 7 గం॥ – 8.30 ని॥ వరకు | సాంస్కృతిక కార్యక్రమములు, శాంతి వేదిక – శ్రీ శాంతి ప్రాథమికోన్నత పాఠశాల, ఓంకార్ & లైన్స్ బదిరుల పాఠశాల, శ్రీ శాంతి ఆశ్రమం, విశాఖ శాఖ. |
| **ది. 20.01.2017 (శుక్రవారం)** | దివ్య సందేశములు, ఓంకార్ మందిరము |
| ఉ॥ గం॥ 10.30 ని॥ల నుండి 12.00 గం॥ల వరకు | |
| ముఖ్య అతిథులు : | **పూజ్యశ్రీ స్వామి ముక్తానంద**, ఆధ్యాత్మిక అధిపతి, ఆనందాశ్రమం, కాంజన్‌గాడ్, కేరళ **శ్రీ డబ్ల్యు.పి. వసందాని గారు,** ధర్మకర్త, కిషిన్‌చెంద్ చెల్లారామ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ముంబై |
| మ॥ 3 గం॥ నుండి 4.30 వరకు | గాత్ర కచేరి – శాంతి వేదిక **కుమారి కొండాసాయి తేజోమానస**, ఆకాశవాణి, విశాఖపట్నం, బి–గ్రేడు (భక్తి), యువవాణి కళాకారిణి (శాస్త్రీయ) |
| సా॥ 5 గం॥ – 6 గం॥ వరకు | దివ్య సందేశములు, ఓంకార్ మందిరము |
| ముఖ్య అతిధి : | పూజ్యశ్రీ స్వామి తత్త్వవిదానంద సరస్వతి ఉపాధ్యక్షులు, స్వామి దయానంద ఆశ్రమం, ఋషీకేష్ |

| | |
|---|---|
| రాత్రి 6 గం॥ - 8.30 ని॥ వరకు | సాంస్కృతిక కార్యక్రమములు శాంతి వేదిక శ్రీ శాంతి గురుకుల విద్యార్థులు. మాతృ ఆశ్రమం. |
| **ది. 21.01.2017 (శనివారం)** | ఓంకార్ మందిరం, **పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్** |
| ఉ॥ 7 గం॥లకు | వారి పాదుకా అష్టోత్తర శతనామార్చన |
| జన్మదిన సందేశము : | **పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ** |
| శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది సంచిక ఆవిష్కరణ : | **పూజ్యశ్రీ పద్మనాభానంద సరస్వతి** |
| ఉ॥ 9 గం॥లకు | వస్త్రదానం |
| ఉ॥ 10 గం॥లకు | శ్రీ విశ్వనాథ మందిరంలో లక్షపత్ర బిల్వార్చన<br>**బ్రహ్మశ్రీ ద్విభాష్యం సీతారామమూర్తి** |
| ఉ॥ 11 గం॥లకు | మహా ప్రసాద వితరణ |
| మ॥ 3 గం॥ - 4.30 ని॥ వరకు | హిందూస్థాని భజనలు - శాంతి వేదిక<br>**సర్వమాధురి సంగీత విద్యాలయం, కాకినాడ** |
| సా॥ 5.30 ని॥ల నుండి | దివ్య సందేశములు, ఓంకార్ మందిరము |
| గం॥ 8.30 ని॥ల వరకు | స్వామి ఓంకార్ జన్మదిన సభ<br>**పూజ్యశ్రీ స్వామి పద్మనాభానంద సరస్వతి**<br>**పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ**<br>**పూజ్యశ్రీ స్వామి ముక్తానంద**<br>**పూజ్యశ్రీ స్వామి తత్త్వవిదానంద**<br>**పూజ్యశ్రీ స్వామిని శీలానంద మాతాజీ**<br>**పూజ్యశ్రీ స్వామిని లలితానంద సరస్వతి మాతాజీ**<br>ఆధ్యాత్మిక అధిపతి, ఆత్మ విద్యా ఆశ్రమం, చారిటబుల్ ట్రస్టు, నిడదవోలు<br>**పూజ్యశ్రీ స్వామి రామానంద, స్థాపకులు**<br>రమణ సేవాశ్రమము, రాచపల్లి |
| ముగింపు - అభినందన | **పూజ్యశ్రీ స్వామిని వినమ్రానంద సరస్వతి**<br>ఉత్తరాధికారిణి, శ్రీ శాంతి ఆశ్రమం |

### ఆశ్రమమునకు మార్గము

కత్తిపూడి హైవే జంక్షన్ నుండి 12 కి.మీ. (రోడ్డు మార్గం ద్వారా)
అన్నవరం నుండి వయా కత్తిపూడి 25 కి.మీ. (రోడ్డు మార్గం ద్వారా)
సామర్లకోట నుండి 50 కి.మీ. (రోడ్డు మార్గం ద్వారా)



## ఓం శ్రీ ఓంకారాయ నమః
## శ్రీ శాంత్యాశ్రమ శతాబ్ది ఉత్సవాలు
## ది. 21.01.2016 నుండి 21.01.2017 వరకు
## ఆహ్వానము

### విశ్వమత శాంతి సమ్మేళనము

బ్రహ్మలీన పరమపూజ్యశ్రీ ఓంకార స్వామి వారి దివ్య ఆశీస్సులచే
పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి ఆధ్వర్యంలో

**ది. 12.01.2017 (గురువారం ఉ॥ 9.30 ని॥ల నుండి 12.30 ని॥ల వరకు** శ్రీ శాంతి ఆశ్రమం, తోటపల్లి కొండలు, తూ॥గో॥ జిల్లాలో విశ్వమత శాంతి సమ్మేళనము జరుగును.

ఈ కార్యక్రమములో మీరు అందరు హాజరై విశ్వశాంతి స్థాపనలో భాగస్వాములవ్వాలని కోరుకుంటున్నాము.

**సభాధ్యక్షులు** : **పూజ్యశ్రీ స్వామిని వినమ్రానంద సరస్వతి**
ఉత్తరాధికారిణి, శ్రీ శాంతి ఆశ్రమం

**ముఖ్య అతిధులు :**

**పూజ్యశ్రీ స్వామిని పరావిద్యానందగిరి మాతాజీ - హిందూ ధర్మ ప్రతినిధి**
**పూజ్యశ్రీ వెన్. ఆంధ్ర అనాలయోగారు - బౌద్ధ ధర్మ ప్రతినిధి**
**పూజ్యశ్రీ భవర్‌లాల్ జైన్ గారు - జైన ధర్మ ప్రతినిధి**
**పూజ్యశ్రీ సర్ధార్ ధరమ్ సింగ్ గ్రాంతి గారు - సిక్కుధర్మ ప్రతినిధి**
**రెవ.డా॥ పృధ్విరాజ్ పాస్టర్ గారు - క్రైస్తవ ధర్మ ప్రతినిధి**
**హాజీ మహమ్మద్ ఖాదర్ ఖాన్ గారు - ఇస్లామ్ ధర్మ ప్రతినిధి**

# వార్తలు - మాతృ ఆశ్రమం

**1.11.2016 - 3.11.2016 వరకు : స్వామి కృష్ణానందగిరి**, క్షేత్ర పీఠాధిపతి, శ్రీ వాసవి శాంతి ధామం, పెనుగొండ నుండి విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన, పుష్పమాలాంకరణ వెనుక వున్న గూఢార్థం దగ్గర నుండి మాండుక్య కారికలు, ఉపనిషత్తుల వరకు బోధించారు. నామ రూప కుల జాతి గోత్ర దేశకాల విషయాలకు అతీతంగా ఏదైతే ఉందో అదే బ్రహ్మతత్త్వం. ఆ బ్రహ్మతత్త్వమే నేను అని భావన చేయాలి. పెంజీకటికి ఆవల వుండే ఏకాకృతి (వెలుగు) ఏదైతే వున్నదో దానిని సేవించాలి అని సందేశం ఇచ్చారు.

**3.11.2016 :** నాగుల చవితి సందర్భంగా **బ్రహ్మచారిణి సుహిత చైతన్యగారు** పూజ నిర్వహించిరి. ఆశ్రమ బాల బాలికలు, ఆశ్రమ వాసులందరు పాల్గొనిరి.

**6.11.2016 - 8.11.2016 వరకు : బ్రహ్మచారిణి విభాచైతన్య,** చిన్మయా మిషన్, ఆదోని నుండి విచ్చేశారు. కైవల్యోపనిషత్తు ధ్యానము, ఓంకారం, హృదయ పుండరీకుడు, ఉమా సంహిత, దేవీస్తుతి, లలితా సహస్రనామాలలోని ముక్తి, భక్తి, యోగము గురించి, మరియు సామూహిక సాధన వలన కలిగే విశేష ఫలితాలని వివరించారు.

**9.11.2016 - 10.11.2016 వరకు : స్వామి ప్రథమేశానంద,** చిన్మయ స్వర్ణ ప్రభ, విజయవాడ నుండి విచ్చేసి, దైవాసుర సంపద్విభాగయోగం మరియు ఆనందం, సాధనల గురించి తెలియజేసారు.

**11.11.2016 : అవతార్ మెహర్ బాబా కేంద్రం,** కాకినాడ నుండి వారి భక్తులు విచ్చేసిరి. భజనలు, ప్రార్థనలతోపాటు బాబా వారి జీవిత విశేషాల మీద డాక్యుమెంటరీ ఫిలిమ్ చూపించి, బాబా వారు కళ్ళెదుట ఉన్నంత అనుభూతిని అందించారు. బాబా వారు పరమ ప్రేమ స్వరూపులు 30 వేల మంది మహాత్ములను స్వయంగా సేవించారు (పిచ్చి వాళ్ళలాగ కనిపించే, దేహ స్పృహలేని భగవదన్వేషకులు). దక్షిణామూర్తి స్తోత్రంలో చెప్పినట్లు, మౌనం ద్వారా పరబ్రహ్మ తత్త్వాన్ని అర్థం చేసుకోగలము అనేదానికి బాబా జీవితం ప్రతీక. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఆశ్రమవాసులు **శ్రీ కోటేశ్వరరావు** గారికి ధన్యవాదాలు.

**14.11.2016 :** బాలుర ఆవాసంలో బాలల దినోత్సవం **స్వామిని వినమ్రానంద** వారి అధ్యక్షతన, **శ్రీ భగవాన్ మాస్టారు** నిర్వహించిరి. పిల్లల సందేశాలు, పాటలతో పాటు, ఆశ్రమవాసులు కూడా తమ సందేశాలను, పాటలను పిల్లలకోసం అందించారు. తదనంతరం వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించిరి.

**15.11.2016 - 16.11.2016 వరకు : మాతా త్యాగీశానందపురి,** రామకృష్ణ భక్త సమాజము, గుంటూరు నుండి విచ్చేసిరి. వారి సందేశమునకు ముందు చక్కటి సంకీర్తనలు చేసిరి. కర్మ, భక్తి, జ్ఞాన, యోగ సూత్రాలు, చిత్త ఏకాగ్రతకు జపం యొక్క ఆవశ్యకత, కీర్తనల యొక్క విశేషత గురించి వివరించిరి. విశేషంగా గోనిక అనే తపస్విని జన్మ వృత్తాంతాన్ని తెలిపారు. గోనిక తాను పొందిన జ్ఞానాన్ని ఇతరులకు పంచడం కోసం, పతంజలి మహర్షికి జన్మనిచ్చుట, ఆయన యోగసూత్రాలు ప్రతిపాదించుట వివరించిరి.

**17.11.2016 : స్వామిని నిర్మలానంద** చిన్మయారణ్యం - త్రికూట నుండి విచ్చేసి, భక్తి జ్ఞాన విశేషతను తెలిపే భాగవత కథలను, రాధయొక్క, గోపికల యొక్క పరమ భక్తే నిజమైన భక్తి అని భక్తికి సంబంధించిన సన్నివేశాలను ఉదహరించిరి.

**18.11.2016 : స్వామిని ప్రతిష్ఠానంద** చిన్మయ మిషన్, అనంతపురం నుండి విచ్చేసిరి. నచికేతోపాఖ్యానములో చెప్పబడినట్లు తల్లిదండ్రుల ఋణం, సమాజ ఋణం తీర్చుకుంటేనే ఆత్మజ్ఞానం ప్రాప్తిస్తుందని, గీతలో తెలిపిన మోహాన్ని తొలగించుకునే మార్గం, జ్ఞానార్జనకు అలవరచుకోవల్సిన గుణాలు, ఇంద్రియాలకు బానిస అయితే పతనం తప్పదని, జ్ఞానార్జనకు గురు శుశ్రూత యొక్క ఆవశ్యకత గురించి తెలుపుతూ గురువు అజ్ఞానమనే తెరను తొలగిస్తేనే ఆ పరమ జ్ఞానం లభ్యం అవుతుంది అని తెలిపారు.

**23.11.2016 :** ఉ॥ 7.30 గం॥లకు **శ్రీ సత్యసాయి బాబా** వారి జన్మదిన సందర్భంగా అష్టోత్తర శతనామార్చన **బ్రహ్మచారిణి సుహిత** చైతన్య గారిచే నిర్వహించబడినది. మరియు **కీ॥శే॥ డి.యల్. శాస్త్రిగారి** జ్ఞాపకార్థంగా గురుకుల విద్యార్థులకు **వస్త్ర** దానము, అందరికీ అన్నదానము జరుపబడినది. ఉ॥ 10.30 గం॥లకు **శ్రీ రామకృష్ణ సేవా సమితి, వేట్లపాలెం** నుండి సుమారు 30 మంది భక్తులు వచ్చి భజనలు నిర్వహించారు. సా॥ 6 గం॥లకు **శ్రీ పోలిశెట్టి గోవిందరావు గారు** రిటైర్డ్ ఎక్సిక్యూటివ్, ఆఫీసర్ అన్నవరం దేవస్థానం నుండి విచ్చేసి ప్రవచించిరి. సత్యం, ధర్మం, ఆధారంగా చేసుకొని రామాయణంలో అనేక ఘట్టాలను వివరించారు. విశేషంగా కౌసల్యాదేవి, సీతాదేవి యొక్క కర్తవ్య నిర్వహణ, గోసేవ, యక్షప్రశ్నల గురించి కూడా ప్రస్తావించారు. ధర్మం అనుసరిస్తేనే ముక్తి లభిస్తుందని ముగించారు.

**24.11.2016 - 25.11.2016 : శ్రీ సాయి బాబాగారు** కోటగిరి నుండి **బ్రహ్మచారి తద్వనచైతన్య** వారి సంగీత బృందంతో విచ్చేశారు. 12 మంది సభ్యులు గల ఈ బృందం రెండు రోజులు భక్తులందరిని భక్తి పారవశ్యంలో ముంచెత్తిరి. స్వామి ఓంకార్, "నామం ద్వారా శరీరం అంతా ఉత్తేజత పొందుతుందని" నొక్కి వక్కాణించిన విధంగా ఈ భజనల ద్వారా పండరీపురం వెళ్ళిన భావన కలిగెను అని వినమ్రవారు వర్ణించారు. వారి యొక ఒక పాటకి ఆశ్రమ బాలుడు **దుర్గాప్రసాద్ నాట్యం (శివతాండవం)** అందర్ని ఆకట్టుకున్నది,

నాట్యం నేర్పిన వీణ **రుక్మిణిగార్ని** ప్రశంశించిరి.

**29.11.2016 : స్వామి తుకారామ్,** గుంటూరు నుండి వచ్చారు. వీరు పోతన భాగవతము నుండి గజేంద్రోపాఖ్యానము గురించి ప్రవచించారు. వీనులకు విందైన పోతన పద్యములను తమ కమనీయమైన స్వరముతో పాడుతూ వ్యాఖ్యానించిరి. వీరి పద్యాలు ఎంతో హృదయానందాన్ని కలిగించాయి. సాకార, నిరాకార ఉపాసనలు మరియు ధ్యానము చేసుకొనుటను వివరించిరి.

పరమపూజ్యశ్రీ చిదానంద స్వామి జన్మతేదీ 24న ప్రతి నెలవలె ఈ నెలకూడ మాతృఆశ్రమంతో పాటు కోటగిరి, వాల్తేరు, కాకినాడ, పిఠాపురం శాఖలలో వృద్ధులకు పప్పు, బియ్యం వితరణ జరిగెను.

## వార్తలు - కాకినాడ శాఖ

**30.11.2016 :** శ్రీ శాంతి ఆశ్రమ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా **ప్రవచన చక్రవర్తి, పూజ్య గురువులు, వాచస్పతి, కళానిధి బ్రహ్మశ్రీ డా॥ చాగంటి కోటేశ్వరరావు గారు** ఓంకారము మీద ప్రవచించిరి. ఓంకారము యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ భాగవతం, ఉపనిషత్తులు, భ.గీ. నుండి ఉదాహరణలు తీసుకుని ఓంకారం యొక్క ఉపాసన, దాని ద్వారా కలిగే ఆనందస్థితి గురించి వివరించారు. పూజ్య ఓంకార స్వామి ప్రణవ ఉపాసన శక్తిచే సర్వత్ర భగవంతుని దర్శించిన మహనీయుడు. వారి యొక్క తపస్సు శక్తి వలన శాంతి ఆశ్రమానికి 100 నిండాయి. ఈ శుభ సమయాన ఈ విధంగా శతాబ్ది ఉత్సవాలలో పాల్గొని ఓంకారమును గురించి మాట్లాడుట అనేది ఓంకార స్వామి అనుగ్రహమేనని వారి పాదాల విందములకు నమస్కారం తెలిపారు.

**శ్రీమతి రుక్మిణి** గారు ప్రార్థన చేసిన తర్వాత శ్రీ కోటేశ్వరరావు గారు దీప ప్రజ్వలన, ఓంకారస్వామి ఫోటోకు పుష్పమాలంకరణ చేసి తమ ప్రసంగమును ప్రారంభించిరి. ప్రసంగానంతరం, తమ కోర్కె ప్రకారం ప్రసంగించి తమ జీవితములను ధన్యము చేసిరని **శ్రీ వింజమూరు రాధాకృష్ణగారు** కృతజ్ఞతలు తెలియజేసిరి. **స్వామిని వినమ్రానందవారు, శ్రీ చాగంటి కోటేశ్వరరావు గార్కి,** భక్తులందరికి శాంతి ఆశ్రమ తరుపున కృతజ్ఞతలు తెలియజేసిరి. మరియు ఈ కార్యక్రమం కోసం కృషిచేసిన **శ్రీ నల్లం సత్యనారాయణ గారు** మరియు **శ్రీ వింజమూరి రాధాకృష్ణ గార్కి** శాంతి విద్యాలయ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపిరి, **బ్రహ్మచారిణి సుహిత చెతన్య** గారి శాంతి ప్రార్థనతో నాటి కార్యక్రమం విజయవంతంగా ముగిసెను. సుమారు 700 మంది భక్తులు నాటి కార్యక్రమంలో పాల్గొనిరి.



## వార్తలు - పిఠాపురం శాఖ

శ్రీ శాంత్యాశ్రమ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పిఠాపురం శాఖలో సత్సంగం వస్త్రదానం, అన్నదానం నిర్వహించబడినది. **మాతాజీవారు** దీప ప్రజ్వలన, పుష్పమాలాంకరణతో కార్యక్రమం ప్రారంభించబడినది. **దంపతులు శ్రీ అబ్బిరెడ్డి రామచంద్రా రెడ్డి & శ్రీమతి త్రివేణి గార్ల** స్వాగతోపన్యాసము తర్వాత, **మాతాజీ వారు, వినమ్రానంద వారు** వారి దివ్య సందేశమును అందించిరి. తదుపరి **శ్రీ రామచంద్రా మిషన్** విశాఖ శాఖ నుండి **శ్రీమతి పద్మలీలగారు** 10 ని॥ పాటు ధ్యానం నిర్వహించారు. **శ్రీ ఆదర్శ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వసంత ప్రసాద్ గారు** భారతదేశం యొక్క ఆధ్యాత్మిక సంపద గురించి ప్రసంగించిరి. వారి బాల బాలికలు గీతా శ్లోకాలు, భజనలు, పాటలు పాడిరి. వారి ఉపాధ్యాయినులు కార్యక్రమము నిర్వహించిరి. విశాఖ, కాకినాడ, పిఠాపురం శాంతి ఆశ్రమ శాఖలలో క్రమం తప్పకుండా రామచంద్రమిషన్ తరపున హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన తరగతులను నిర్వహిస్తున్న **శ్రీమతి పద్మలీల, శ్రీ కె.వి.ఆర్. మూర్తి, శ్రీమతి కవిత** గార్లు రావడమే కాకుండా ఆయా ప్రాంతముల నుండి వారి భక్తులను కూడా ఈ కార్యక్రమానికి తీసుకొని రావడం ఒక విశేషం. సుమారు 90 మంది భక్తులు నాడు కార్యక్రమానికి హాజరైనారు. 300 వందల మంది వృద్ధులకు దుప్పట్లు పంచిపెట్టారు. మరియు కార్యక్రమం అనంతరం అన్నదానము చేసిరి.

---

**మాతృ ఆశ్రమం :**
1. శాంతి ఆశ్రమము
   తోటపల్లి కొండలు, పిన్ : 533446
   వయా శంఖవరం, తూ॥గో॥ జిల్లా
   ఫోన్ : 7382009962

**2. విశాఖ శాఖ : శాంతి ఆశ్రమము**
   లాసన్స్‌బే, పెదవాల్తేరు - 530 017
   విశాఖపట్నం, ఫోన్ : 0891-2538689

**3. విశ్వశాంతి క్షేత్రం,**
   కైలాసరిగి,
   విశాఖపట్నం

**4. కోటగిరి శాఖ :**
   పీస్ సెంటర్,
   డార్‌మోనా రోడ్, కోటగిరి-643217
   నీలగిరి జిల్లా, తమిళనాడు
   ఫోన్ : 04266-271945

**5. కాకినాడ శాఖ :**
   శాంతి ఆశ్రమము, అశోక్ నగర్,
   కాకినాడ-533 004, తూ॥గో॥ జిల్లా.

**6. పిఠాపురం శాఖ :**
   స్టువర్టుపేట,
   పిఠాపురం - 533 450.

## శాశ్వత అన్నదానము

1. రూ. 5,000-00 శ్రీ ఎస్. తరుణ్ గారు, బెంగుళూరు, వీరి జన్మదిన సందర్భముగా
2. రూ. 6,000-00 శ్రీమతి కొంగర శారదగారు, యు.ఎస్.ఎ.
   వీరి అత్తయ్యగారు కీ॥శే॥ కొంగర అమ్మాజీ గారి జ్ఞాపకార్థము
   ఆత్మశాంతి కోరుతూ
3. రూ. 6,000-00 శ్రీమతి కొంగర శారదగారు, W/o. రామకృష్ణారావు గారు, యు.ఎస్.ఎ.
   వీరి మావయ్య గారు కీ॥శే॥ కొంగర వీర్రాజుగారి జ్ఞాపకార్థం, ఆత్మశాంతి కోరుతూ
4. రూ. 5,000-00 శ్రీ వుప్పలపాటి శ్రీరామమూర్తి చౌదరి గారు, వాదాలకుంట
   వీరి కుటుంబసభ్యుల ఆయురారోగ్య భాగ్యములు కోరుతూ
5. రూ. 5,000-00 శ్రీ కె. ఈశ్వరరాజు గారు, విశాఖపట్నం, లేటు కాపల్లి ధర్మరాజు గారి జ్ఞాపకార్థం
6. రూ. 10,000-00 శ్రీ పైడా సోమేశ్వరరావు గారు, కాకినాడ
   వీరి తండ్రి గారు కీ॥శే॥ పైడా కృష్ణారావు గారి జ్ఞాపకార్థం
7. రూ. 20,016-00 శ్రీ అంబటి వీరభద్రరావు గారు, ఏలేశ్వరము,
   వీరి మేనత్త గారు కీ॥శే॥ శ్రీమతి వట్టి నూకరాజు గారి జ్ఞాపకార్థం,
   ఆత్మశాంతి కోరుతూ
8. రూ. 25,029-00 శ్రీ అంబటి వీరభద్రరావు గారు, ఏలేశ్వరము, వీరి తండ్రి గారు కీ॥శే॥ అంబటి
   సూర్యారావు గారి జ్ఞాపకార్థము, ఆత్మశాంతి కోరుతూ
9. రూ. 25,029-00 శ్రీ అంబటి వీరభద్రరావు గారు, ఏలేశ్వరము, వీరి అమ్మగారు కీ॥శే॥ అంబటి
   వీర్రాజుగారి జ్ఞాపకార్థం, ఆత్మశాంతి కోరుతూ
10. రూ. 5,000-00 శ్రీ ఆర్.పి.వి. రావు గారు, కళ్యాణ్ (మహారాష్ట్ర)
11. రూ. 5,000-00 శ్రీ మురాల సూర్యనారాయణ రాజారావు & శ్రీమతి గెడ్డం అరుణ కుమారి
    గార్లు, కాకినాడ, పూజ్యమాతాజీ జన్మదినమునకు అన్నదానం
12. రూ. 5,000-00 శ్రీ వి. శివరామ్ రాజు గారు, రామవరప్పాడు (విజయవాడ రూరల్)
    వీరి తల్లిదండ్రులు కీ॥శే॥ వానపాల అనసూయగారు, రామకృష్ణం రాజు గార్ల
    జ్ఞాపకార్థం, ఆత్మశాంతి కోరుతూ
13. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, శ్రీ జగదీశ్వర రావుగారు
    మరియు కాంతిమతి గార్ల ఆయురారోగ్యములు కోరుతూ, మనశ్శాంతి కోరుతూ
14. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, వీరి చెల్లెలు గారు మరియు
    బావగార్ల వివాహ మహోత్సవము సందర్భముగా ఆయురారోగ్యములు
    కోరుతూ, మనశ్శాంతి కోరుతూ
15. రూ. 5,000-00 శ్రీ ఆర్.ఆర్. రావు గారు & శ్రీ ఆర్.వి. సుబ్బారావు గారు, విశాఖపట్నం
    వీరి తండ్రి గారు కీ॥శే॥ రాయసం చంద్రశేఖర రావు గారి జ్ఞాపకార్థం,
    ఆత్మశాంతి కోరుతూ

## విరాళములు

1. రూ. 1,000-00 శ్రీ ఆర్. లక్ష్మినారాయణ గారు, కాకినాడ



2. రూ. 1,116-00 శ్రీమతి శీరం విజయలక్ష్మి గారు, W/o. సూర్యనారాయణ గారు, ఏలూరు
3. రూ. 1,000-00 శ్రీ సుసర్ల హనుమంతరావు గారు, హైదరాబాద్,
   శతజయంతి వుత్సవముల నిమిత్తము
4. రూ. 2,000-00 శ్రీమతి సుసర్ల కామేశ్వరి గారు, హైదరాబాద్,
   శతజయంతి వుత్సవముల నిమిత్తము
5. రూ. 2,000-00 శ్రీమతి ఎమ్. దుర్గాదేవి గారు, కాకినాడ, అన్నదానం నిమిత్తం
6. రూ. 3,000-00 శ్రీమతి బి. శుభాషిణి గారు, విశాఖపట్నం
7. రూ. 1,000-00 శ్రీ నల్లమిల్లి సూర్రెడ్డి గారు, కాకినాడ
8. రూ. 1,116-00 శ్రీ బీమిరెడ్డి విష్ణు చక్రవర్తి గారు, ఏలేశ్వరం
9. రూ. 1,000-00 శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి గారు, ఆరవల్లి (పశ్చిమ గోదావరి)
10. రూ. 50,000-00 శ్రీ గైనేడి శ్రీనివాస్ గారు, హైదరాబాద్, చిల్డ్రన్ ఎడ్యుకేషన్
    కీ॥శే॥ శ్రీ గైనేడి వీరవెంకట హనుమంతరావు గారి పుట్టిన రోజు సందర్భముగా
11. రూ. 2,000-00 శ్రీ వింజమూరి రాధా కృష్ణగారు, కాకినాడ, పిల్లలకు స్వీట్స్ నిమిత్తం
12. రూ. 1,000-00 శ్రీ ఎమ్. రామకృష్ణారావు గారు,గురుగ్రామ్ (హర్యానా)
13. రూ. 2,000-00 శ్రీ వానపాల శివరామరాజు గారు, విజయవాడ
14. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, విద్యార్థుల చదువు నిమిత్తం
15. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, గోసంరక్షణ నిధి
16. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, గురుకుల విద్యార్థుల సంక్షేమనిధి
17. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, వృద్ధుల సంక్షేమనిధ
18. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, గ్రంథాలయము నిధి
19. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, ప్రింటింగ్ & పబ్లికేషన్ నిధి
20. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, రిసెప్షను రూము
    నిర్మాణము నిమిత్తము
21. రూ. 5,000-00 శ్రీమతి బి.జె. కాంతిమతి గారు, బెంగుళూరు, ఆశ్రమ నిర్వహణ

## నిర్మాణ - విరాళము

1. రూ. 50,000-00 శ్రీ వుప్పలపాటి శ్రీ రామమూర్తి చౌదరి గారు, వాదాలకుంట
   రిసెప్షను రూము నిర్మాణము నిమిత్తము
2. రూ. 10,000-00 శ్రీ పి.వి. రెడ్డి నాయుడు గారు, నాశిక్ మైత్రేయి ఆశ్రమము
   కొత్త కుటీరములు నిమిత్తము
3. రూ. 10,000-00 శ్రీ పి.వి.వి.భగవాన్ గారు, శ్రీ శాంతి ఆశ్రమం, మైత్రేయి ఆశ్రమం
   కొత్త కుటీరము నిమిత్తము
4. రూ. 5,000-00 శ్రీమతి అల్లూరు ప్రభావతి గారు, కాకినాడ, మైత్రేయి ఆశ్రమం
   కొత్త కుటీరము నిమిత్తము
5. రూ. 5,000-00 శ్రీమతి ఆర్. వసుమతి నాయుడు గారు, పూణె, మైత్రేయి ఆశ్రమం
   కొత్త కుటీరము నిమిత్తము